వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 24, జూలై 2024 16 పేజీలు




## జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకై


# పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్య శారద**

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త : జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం


౧ వేజీలో


# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను విజయవంతం చేయండి



**మావోయిస్టు రాష్ట్ర కమిటీ పిలుపు**

ములుగు క్రైమ్, ప్రభాతవార్త : జులై 28 నుండి ఆగష్టు 3వ తేది వరకు జరగే అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఇజయవంతం చేయాలని మావోయిస్టు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది ఈ మేరకు అ పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట మంగళవారం లేఖ విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని అ లేఖలో కోరింది


2 లో..


# రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్, ప్రభాతవార్త జిల్లాలోని రైతులకు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని వారు ఎలాంటి


8లో







# మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటు...



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా శక్తి క్యాంటిన్ ఏర్పాటుపై ఐడివోసిలో రూములను పరిశీ లించారు.

ఈ సందర్బంగా క్యాంటీన్ ఏర్పాటు గురించి డిఆర్డీఓ నరేష్‌ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సంద ర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం జిల్లాలోని అన్ని మండ లాలల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా శక్తి


16 వేజీలో





# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరపండి!

మొదటి పేజీ తరువాయి

50 సంవత్సరాల పురోగమన క్రమంలో కేంద్ర కమిటి పొలిట్ బ్యూరో ఉండి సాధారణ పీడిత ప్రజల వరకు వేనవేల మంది మన ప్రియతమ కామ్రేడ్స్ వీర యోధులు వీర వనితలు అనేక మంది పీడిత ప్రజలు తమ నునువెచ్చని నెత్తురు ధార పోసి ప్రాణాలు అర్పించారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి గత సంవత్సర కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనసాగిస్తున్న విప్లవ ప్రతి ఘాతుక సూరజ్ కుండ్, ఆపరేషన్ కగార్‌ను విరోచితంగా ప్రతిఘటిస్తూ దేశ వ్యాప్తంగా 200 మందికి పైగా కామ్రేడ్స్ అమరత్వం పొందారు. వీరి మహోన్నత త్యాగాల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు పునరంకితమవడానికి జూలై 28న అమర వీరుల సంస్మరణ వారాన్ని ప్రతి యేట జరుపుకుంటున్న విషయం ప్రజలందరికి తెలిసిందే. అయితే ఈ యేడు బ్రాహ్మణీయ ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకమై అత్యంత క్రూరమైన ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తున్న దాడుల మధ్య జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా అత్యున్నత త్యాగాలు చేసి అసువులు బాసిన అమరులందరికి వీరయోధులకు వీర వనితందరికి మన పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది. సామ్రాజ్య వాదుల, బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పీడిత ప్రజలను, సహజ వనరులను తమ ఇష్టానుసారంగా లూటీ చేసేందుకు మోడీ నాయకత్వంలోని బీజేపీ నవభారత్, వికసిత్ భారత్ నిర్మాణం పేరుతో 2047 వరకు దేశాన్ని బ్రాహ్మణీయ హిందుత్వ రాజ్యం నిర్మించే లక్ష్యంతో సామ్రాజ్యవాదుల, దళారీ పాలకుల ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకుపోతున్నది. విదేశీ పెట్టుబడులు దేశంలోకి స్వేచ్ఛగా చొచ్చుకొచ్చేలా నిబంధనలను సరళతరం చేసింది. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా ప్రచారంతో సామ్రాజ్యవాదుల పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నది. భారత దేశంలో గుత్త పెట్టుబడికి లాభాలు సమకూరుస్తానని సామ్రాజ్యవాదులకు మోడీ వాగ్దానం చేశాడు. అందుకు భారత దేశంలో ఉన్న అపార వనరులను, చౌక శ్రమను మార్కెట్‌ను యదేచ్ఛగా కొల్లగొట్టడానికి సామ్రాజ్యవాదులతో దళారి నిరంకుశ బడా బూర్జువాలతో ఆధానీ, అంబానీలతో అనేక ఒప్పందాలు చేసుకున్నారు. దేశ సంపదలను దోచుకునేలా నిబంధనలు చట్టాలను సవరిస్తున్నారు. అందులో భాగంగా వందకు పైగా చట్ట సవరణలు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నీళ్ళు, నిధులు, నియామకాలు, ఎన్‌కౌంటర్లు లేని ప్రజాస్వామిక తెలంగాణ కొరకు దశబ్దాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణలో నేడు కనీసం ప్రజాస్వామిక హక్కులు కరువయ్యాయి. తెలంగాణ ప్రజలను నయ వంచనకు గురి చేసిన బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని ప్రజలు కూల్చివేసి బుద్ధి చెప్పారు. ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్యం అనే వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం బీజేపీతో చేతులు కలిపి ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం. బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసి మావోయిస్టులను నిర్మూలించడానికి సీఆర్పీఎఫ్ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కావాలని, అదనంగా నిధులు కేటాయించాలని కోరుతున్నారు. ప్రజాస్వామిక బద్ధంగా పోరాడుతున్న ప్రజలపై నిరుద్యోగులపై ప్రశ్నిస్తున్న ప్రజాస్వామిక వాదులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రజలను నమ్మించడానికి ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సామ్రాజ్యవాదులకు,దేశీయ, విదేశీ బడా కార్పొరేట్లు అదాని, జిందాల్ గోపి ఇండియా సంస్థ, వెబ్ వెర్క్ సంస్థలకు కొమ్ము కాస్తున్నారు.మన దేశంలో బ్రాహ్మణీయ, హిందుత్వ రాజ్యనిర్మాణానికి, సామ్రాజ్యవాదుల, కార్పోరేట్ల దళారీ పాలకుల దోపిడీ విధానాలకు అడ్డంకిగా మారిన మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి అనేక పథకాలను రూపొందించారు. గత దశాబ్ద కాలానికి పైగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ని దేశ అంతరంగిక భద్రతకు పెను ప్రమాదంగా భావిస్తూ వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మావోయిస్టు పార్టీని సమూలంగా నిర్మూలించే దుష్ట లక్ష్యంతో విప్లవ ప్రతిఘాతుక దాడులను కొనసాగిస్తున్నారు. 5 దశాబ్దాల భారత విప్లవ చరిత్రలో అనేక అణిచివేత క్యాంపెయిన్‌లు చేపట్టారు. కాని ప్రజలు ప్రజాయుద్ధంతో అనేక అణిచివేత క్యాంపియన్లను ఓడిస్తూ వస్తున్నారు. ఇప్పుడు కొత్తగా 2024 లో మూడు సంవత్సరాల్లో మావోయిస్టు రహిత భారత్‌ను నిర్మిస్తామంటూ ఆపరేషన్ కగార్ పేరుతో వేలాది అర్థ సైనిక, సైనిక బలగాలను పెద్ద యెత్తున మోహరించి సైనిక క్యాంపెయిన్ చేపట్టి అత్యంత క్రూరమైన నరసంహార దాడిని తీవ్రతరం చేస్తూ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫాసిస్టు పాలనను కొనసాగిస్తూ సామ్రాజ్యవాదులకు దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారు. ప్రగతి శీల, ప్రజాస్వామిక లౌకిక శక్తులపై హేతువాదులపై కలంధారి మావోయిస్టులూ, అర్బన్ నక్సలైట్లు అంటూ ముద్ర వేసి వారిపై కక్షపూరిత దాడులు చేస్తున్నారు. అణిచివేతకు విరీతమైన నిధులు కేటాయించి ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఆయుధ బలగాలనుమరింత క్రూరమైన అణిచివేత యంత్రాలుగా తయారు చేస్తూ దేశ ప్రజలై యుద్దానికి దింపారు. ఈ అమానవీయదాడిని ప్రతిఘటిస్తూ కామ్రేడ్స్ కా.సాగర్ (డివిసియం), కా. మనీరామ్, కా. లక్ష్మణ్ కర్రెగుట్టపై గ్రే హౌండ్స్ పోలీసులు చేసిన ఏక పక్ష కాల్పుల్లో అమరులయ్యారు. కా. మంగు (డివిసియం), కా. వర్గేష్ (డివిసియం), కా.రాజు, కా.బుద్రు, మహారాష్ట్రలోని గడిచిరోలి సీ 60 పోలీసులు ఇన్‌ఫార్మర్ల ద్వారా అన్నంలో విషమిచ్చి చంపారు. ఏప్రిల్ 16 ఆపటోల వద్ద డీఆర్జీ పోలీసులు వందల బలగాలు చుట్టుముట్టి చేసిన కాల్పుల్లో 29 మంది అమరులు కాగా అందులో 17 మంది నిరాయుధులను పట్టుకొని గ్రామస్తుల ఎదుట కాల్చి చంపారు. అందులో కా. సిరిసిల్ల సుధాకర్ (డివిసియం), (వల్లగరిగే) అమరుడయ్యాడు. ఏప్రిల్ 30న కాకూర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లో కా.జెగన్న, కా. వినయ్‌లతో పాటు 10 మంది క్రామేడ్స్ అమరులయ్యారు. 2023 సెప్టెంబర్ 23న ప్రమాదవశాత్తు నది ప్రవాహంలో కొట్టుకెళ్లి కా. దామదాదా (యంయం.సీ ఇంచార్జీ) అమరుడయ్యాడు. బీజాపూర్ జిల్లాలో ధర్మారం పోలీసు క్యాంపుపై పిఎల్జీఏ చేసిన సాహసోపేత రెయిడ్‌లో శతృవు తూటా తగిలి కా. దేవాల్ (సీవైపీసిఎం) కా. విక్రమ్ (సభ్యుడు) అమరులయ్యారు. అనారోగ్యంతో కస్తూరి పాడు గ్రామం పాలీ అమరురాలు అయింది. ఈ సంవత్సర కాలంలో దేశ వ్యాప్తంగా 200 మందికి పైగా కామ్రేడ్స్ అమరులయినారు. వీరం దరికి పేరు పేరునా తెలంగాణ రాష్ట్ర కమిటి వినవ్రంగా తలవంచి జోహార్లు అర్పిస్తున్నది. వారి ఆశయ సాధనకు తుది వరకు పోరాడుతుందని ప్రతిన బూనుతున్నది. అమరుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది.

# పారిశుధ్య నిర్వహణ తీరు మెరుగు పడాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్‌తో కలిసి పారిశుధ్య పనితీరుపై సమీక్ష**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జూలై 23, ప్రభాతవార్త*




గ్రేటర్ వరంగల్ నగరంలో పారిశుధ్య నిర్వహణ తీరు మెరుగు పడాలని నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో శానిటరీ అధికారులతో పారిశుధ్య నిర్వహణ తీరుపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు విధిగా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య చెత్త తరలింపు, వాహనాల మరమ్మతులను ఎప్పటికప్పుడు పెండింగ్‌లో ఉండకుండా వెంటనే చేపట్టాలని అన్నారు. శానిటేషన్ తక్షణ అవసరాల నిమిత్తం ట్రాక్టర్లను అద్దె ప్రాతిపదికన తాత్కాలికంగా తీసుకుని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కొత్త ట్రాక్టర్ల కొనుగోలుకు వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. శానిటరీ అంశాలకు చెందిన వివిధ వాహనల డ్రైవర్లు వివిధ కేటగిరీలకు చెందిన సిబ్బందితో వాట్స్‌ప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమ న్వయంతో శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, సూపర్ వైజర్లు సాంబయ్య, భాస్కర్, నరేందర్‌తో పాటు ఐటి మేనేజర్ రమేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పంపిణీ

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

దేశంలోనే ప్రసిద్ధిగాంచిన వ్యవసాయ బ్యాంకు ఎంసీఆర్‌సిలో రైతుల రుణమాఫీ పంపిణీ జరిగింది. మంగళవారం జిల్లా సహకార శాఖ అధికారి జి.నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఎంసీఆర్సి అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి అతిథులుగా హాజరై చేతుల మీదుగా లక్షలోపు రుణమాఫీ అయిన రైతులకు నగదు రూపేనా 2698 సభ్యులకు రూ.16,36,16,000ను సభ్యులకు ఖాతాల్లో జమ చేసి రుణమాఫీ జరిగిందని సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం మేనేజర్ మారుపాటి రామ్ రెడ్డి, సంఘం డైరెక్టర్లు సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.



## పర్యావరణ పరిరక్షణకై విద్యార్థులు సైనికుల్లా పనిచేయాలి

**జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస్ స్వామి**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 23, ప్రభాతవార్త :*



నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ ఆధ్వర్యంలో ఏకోక్లబ్ పాఠశాలల విద్యార్థులకు ఎల్.ఈ. డి.ట్యూబ్ లైట్ తయారీ మరియు కంపోస్టు గుంతల నిర్వహణపై ఒక రోజు కార్యశాలను కే.యు.సి.రోడ్ హనుమకొండలోని వికాస్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి మరియు జిల్లా ఎన్.జి.సి. కన్వీనర్ ఎస్. శ్రీనివాసస్వామి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఒకసారి వాడే ప్లాస్టిక్ సంచుల వినియోగంరోజు రోజుకు పెరిగిపోతున్నదని అందువల్ల జరిగే పర్యావరణ విధ్వంసాన్ని విద్యార్థులు గుర్తించి తమ ఇంటి నుండే మార్పును తీసుకొని రాగలిగితే రేపటి ఆరోగ్యకర పర్యావరణం ఈ రోజు విద్యార్థులే అని అన్నారు. శక్తి వనరుల సద్వినియోగం పొదుపులో భాగంగా విద్యుత్ వినియోగ ఖర్చును తగ్గించుకోవడంకోసం లేదు. ట్యూబ్ లైట్లుదోహదం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్జి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అతిథిగా హాజరై విద్యార్థులు మంచి వృత్తిని ఎంచుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షక చర్యలను వ్యాప్తంగా చేసుకోవాలని అన్నారు. కార్యశాలలో జిల్లాలోని 50 ఎకో క్లబ్ పాఠశాలల నుండి 150 విద్యార్థులు మరియు ఆయా పాఠశాలల ఎకోక్లబ్ ఇన్చార్జి ఉపాధ్యాయులు 50 మంది పాల్గొనగా నేషన్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ కోఆర్డినేటర్ బి. విద్యాసాగర్ విద్యార్థులకు టోపీలు, పెన్, నోట్‌ప్యాడ్ అందజేశారు. ఎల్.ఈ.డి. ట్యూబ్‌లైట్ తయారీని కె.కిరణ్, కపోస్టు గుంతల నిర్వహణపై ఎస్.సాయి తెజస్‌లె ఎన్‌జిసి తరుపున విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికాస్ హైస్కూల్ ప్రిన్సిపల్ వాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను జిల్లా సైన్స్ అధికారి అందజేశారు.

## గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువలకు మెరుగైన వైద్య సేవలను వైద్య సిబ్బంది అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్‌పేషంట్ ఔట్ పేషంట్ నవజాత శివులకు అందిస్తున్న వైద్య సేవలు గదులతో పాటు ల్యాబ్‌ను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలో హెచ్ఐవి టెస్టుల సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరిండెంట్ డా.విజయలక్ష్మీ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయించిన పోలీసులు

## పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*



రోడ్డు గుంతలమయంగా మారి నెలల తరబడిగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోలేదు. కానీ ఎట్టకేలకు స్థానిక పోలీసులు దీనిపై దృష్టి సారించారు. గుంతలలో మొరం పోయించి చదును చేయించారు. పోలీసులు తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ పనులు ఆ మార్గంలో వెళ్లే ఎంతో మంది వాహనదారులకు ఊరట కలిగించింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు–కేసముద్రం ప్రధాన రహదారిపై బొల్లెపల్లి శివారు ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న జీసిసి పెట్రోల్ స్టేషన్ ముందు తారు రోడ్డు గుంతలుగా మారింది. రెండేళ్ల క్రితమే ఈ ప్రధాన రోడ్డు నిర్వహణ పనులు జరగగా కొద్ది రోజులకే మళ్లీ ఇక్కడ రోడ్డు గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. దీనిపై ఐదు మాసాల క్రితం 'వార్త' దినపత్రికలో ఒక కథనం కూడా ప్రచురితమైంది. ఆ మార్గంలో ప్రయాణించిన ఎందరో వివిపిలు అక్కడి రోడ్డు దుస్థితిని చూసారు కూడా. అయినా రోడ్డుపై పడిన గోతులను పూడ్చించి చదును చేయించే దిశగా ఆర్అండ్‌బి అధికారులు చర్యలు చేపట్టలేదు. అయితే పోలీసులు మాత్రం రోడ్డు దుస్థితిపై స్పందించారు. గూడూరు సిఐ బాబురావు, ఎస్ఐ సిహెచ్ నగేష్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు బాగు చేయించే పనులకు ఉపక్రమించారు. గట్టి మొరం తెప్పించి గుంతలు పూడ్చించి దోజర్‌తో చదను చేయించారు. గుంతలు పడిన చోట రోడ్డు బాగవడంతో ఆ మార్గంలో ప్రయాణించిన వాహనదారులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు దృష్టి సారించి పెట్రోల్ బంక్ ముందు రోడ్డుపై పడిన గుంతలను శాశ్వత పద్ధతిన ప్యాచ్ వర్క్ ద్వారా సరిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### కేసముద్రంలో సిపిఐ ధర్నా

*కేసముద్రం, జూలై 23, ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్‌లు డిమాండ్ చేసారు. సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలవమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పోరేట్ సంస్థల అప్పగిస్తుండడం వల్ల లక్షలాది మంది ఉద్యోగులు రోడ్డున పడుతున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలపై ఉక్కుపాదం మోపి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో రూపొందించిన విధంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. కార్మికుల సంక్షేమం కొరకు సమగ్ర చట్టాలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంటం ఉపేందర్, దాసరి లింగస్వామి, వడ్డబోయిన లక్ష్మీనర్సయ్య, నలమాస వీరస్వామి, జన్ను రాజేందర్, జూకంటి రవి, శ్రీను పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన విద్యను అందించాలి

### జిల్లా విద్యాధికారి రామారావు

*కేసముద్రం రూరల్,జూలై23,ప్రభాతవార్త*



విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని కల్వల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయాలన్నారు. తమ అభిరుచి ప్రకారం ఇష్టం ఉన్న రంగంలో కష్టపడితే రాణించవచ్చన్నారు. విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని, విషయ అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థి కోయగూర హరిణి ట్రిబులఐటిలో సీటు సాధించినందున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పూల్‌చంద్, గుగులోతు రాము, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తండా సదానందం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయ బృందం బాలాషౌరెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, శంకర్, గోపి, హరికృష్ణ, మోహనకృష్ణ, శ్రీదేవి, సునీల్, రాధ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

*కేసముద్రం, జూలై 23, ప్రభాతవార్త*

శాంతి భద్రత పరిరక్షణ కొరకు జర్నలిస్టులు పోలీసులతో సహకరించాలని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు కోరారు. కేసముద్రం ఎస్ఐగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన మురళీధర్‌రాజును మండలంలోని టియుడబ్ల్యుజెహెచ్143 మండలశాఖ అధ్యక్షుడు ఎనిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అక్రమ వ్యాపారాలు, ప్రజా వ్యతిరేక, సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇలాంటి వ్యవహారాలు జర్నలిస్టుల దృష్టికి వస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని ఎస్ఐ కోరారు. ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక జర్నలిస్టులు వేల్పుల రేవంత్, పందుల రవిచంద్ర, బోడ ప్రశాంత్, గాజుల రవి, మిట్టగడుపుల మహేందర్, యాకాంబరం ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

*కేసముద్రం, జూలై 23, ప్రభాతవార్త*



శాంతి భద్రత పరిరక్షణ కొరకు జర్నలిస్టులు పోలీసులతో సహకరించాలని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు కోరారు. కేసముద్రం ఎస్ఐగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన మురళీధర్‌రాజును మండలంలోని టియుడబ్ల్యుజెహెచ్143 మండలశాఖ అధ్యక్షుడు ఎనిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అక్రమ వ్యాపారాలు, ప్రజా వ్యతిరేక, సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇలాంటి వ్యవహారాలు జర్నలిస్టుల దృష్టికి వస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని ఎస్ఐ కోరారు. రేవంత్, రవిచంద్ర, బోడ ప్రశాంత్, రవి, మహేందర్, యాకాంబరం ఉన్నారు.





## కుల గణన ద్వారా బిసిలను ఆదుకోవాలి

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*



రాష్ట్రంలో కుల గణన ద్వారా బిసిలను ఆదుకోవాలని బిజెపి ఒబిసి మండలశాఖ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు స్థానిక తహసీల్దార్ స్వేతకు మంగళవారం సంఘ ప్రతినిధులు మెమోరాండం అందజేసారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆనాడు కామారెడ్డి ఎన్నికల సభలో ప్రకటించిన బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరారు. కులగణన ద్వారా రిజర్వేషన్ ప్రక్రియను తయారు చేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని వినతిపత్రంలో కోరారు. రాష్ట్రంలోని గొల్ల, కురుమలకు గొర్ల పంపిణీ చేయాలని, చేతి వృత్తుల వారికి బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని, బిసి కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, ఒబిసి కులాలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమం కొరకు రూ.5 వందల కోట్లు కేటాయించి ప్రత్యేక చైర్మన్‌ను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఆరు మాసాల్లో అమలు చేయాలని, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ చేపట్టాలని వినతిపత్రంలో డిమాండ్ చేసారు.

## ఎస్టీ కార్పోరేషన్ రుణాల సబ్సిడీని విడుదల చేయాలి

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*

ఎస్టీ కార్పోరేషన్ ద్వారా గతంలో మంజూరైన రుణాలకు సబ్సిడీ విడుదల చేయించి స్కీములు గ్రౌండింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్‌లోని గిరిజన భవన్‌లో మంగళవారం ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రామన్ననాయక్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ రుణాల అమలు గురించి చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. 2021, 2023 సంవత్సరాలలో గత ప్రభుత్వం ట్రైకార్ రుణాలు మంజూరు చేయగా ఒక మహబూబాబాద్ జిల్లాకే 274 మంది లబ్దిదారులకు సబ్సిడి కింద రూ.2.33 కోట్లు మంజూరు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎస్టీ కార్పోరేషన్ ద్వారా ఆ మొత్తం విడుదల కాలేదని, ఫలితంగా లబ్దిదారులు రుణాలందక ఇబ్బందులు పడుతున్నారని వివరించినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు రామన్ననాయక్ తెలిపారు. ఇదిలా ఉండగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల డిప్యూటీ సెక్రెటరీగా నూతనంగా భాధ్యతలను చేపట్టిన డిఎస్ వెంకన్నను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు రామన్ననాయక్ తెలిపారు. ఆయన వెంట గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ మోహన్‌నాయక్, బిక్కునాయక్ ఉన్నారు.

## నేలవంచ వాసి గుజరాత్‌లో మృతి

*గూడూరు, జూలై 23, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ శివారు నేలవంచ గ్రామానికి చెందిన మూతి శ్రీను (40) గుజరాత్ రాష్ట్రంలోని బావ్లా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు మాసాల క్రితం శ్రీను ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోగా అతని ఆచూకీ కోసం గాలిస్తు పది రోజుల క్రితం గూడూరు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు మృతుడి సమీప బంధువు మూతి భద్రి తెలిపారు. కాగా ఈనెల 22 రాత్రి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ రూరల్‌జిల్లాలోని బావ్లా ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి మృతి చెందినట్లు అక్కడి పోలీసులు మంగళవారం సమాచారమిచ్చారని భద్రి తెలిపారు. మృతదేహం కోసం బంధువులు తరలివెళ్లినట్లు తెలిపారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను అప్పగించిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

## -పోలీస్ సిబ్బందిని అభినందించిన డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి



కాటారం, జూలై 23, (ప్రభాతవార్త)

కాటారం సబ్ డివిజన్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ సాంకేతికతను ఉపయోగించి సేకరించిన సెల్‌ఫోన్లు అప్పగించిన కాటారం డీఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి అందజేశారు. వివరాల్లోకి వెళితే క..జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలమేరకు కాటారం సబ్ డివిజన్ పరిదిలోని 6 పోలీస్ స్టేషన్‌లకు చెందిన వివిధ గ్రామాల నుండి సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ సాంకేతికతను ఉపయోగించి, వాటి ఐఎంఈఐ నెంబర్ల దావనఆర గుర్తించి అట్టి సెల్‌ఫోన్ లొకేషన్ల ఆదారంగా వివిధ ప్రాంతాలనుండి సెల్‌ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు. అందులో కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో 7, మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో 5, కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో 9, అడవి ముత్తారం పోలీస్ స్టేషన్‌లో 2, పలిమెల పోలీస్ స్టేషన్‌లో3, కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో 3, మొత్తం 29 సెల్‌ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు. వాటి అన్నిటి విలువ సుమారు రూ 4 లక్షలు గల వాటిని పోగొట్టుకున్న బాధితులకు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి చేతులమీదుగా అందించారు. అంతేకాక సీఈఐఆర్ పోర్టల్ సాంకేతిక వ్యవస్థను ఎంతో నైపుణ్యంతో వినియోగించి ఇట్టి ఫోన్‌లను సేకరించిన కానిస్టేబుల్ బి. ధనుంజయ్ మరియు ఐటికోర్ కానిస్టేబుల్ వేణు మరియు 6 పోలీస్ స్టేషన్లలో సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ఇంచార్జ్‌లుగా ఉన్న పిసిలు స్వాతి, సింధు, శిరీష, మాషుక్, రమేష్, అరుణ్‌లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్, అడవి ముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కొయ్యూరు ఎస్సై నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటారం డీఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేసినారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనుగోలు చేసినట్లయితే వాటికి సంబంధింత ఒరిజినల్ బిల్లు మరియు బాక్స్ ఉంటేనే కొనుగోలు చేయాలని తెలిపినారు. ఎవరికైనా ఎక్కడైనా ఇతరుల సెల్‌ఫోను దొరికినట్లయితే వారు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫోన్ అప్పగించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ యజమానుల దగ్గరికి ఎవరైనా ఫోన్లు అన్‌లాక్ చేయమని వస్తే, వారి దగ్గర ఒరిజినల్ మొబైల్ బిల్లు, బాక్స్ ఉంటేనే చేయాలని, లేదని చెబితే ఆ మొబైల్ సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని తెలిపారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు ఎవరైనా ఒరిజినల్ బిల్లు, ఆధార్ కార్డు, పోగొట్టుకున్న తేది వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని, ఆన్లైన్ సెంటర్లో గాని సి.ఐ.ఆర్ పోర్టల్ లో పోగొట్టుకున్న మొబైల్ ఐఎంఈఐ నెంబర్, ఆధార్, మొబైల్ నెంబర్ తదితర వివరాలు అప్లోడ్ చేయడం ద్వారా పోలీసు వారు సాంకేతికతను ఉపయోగించి ఫోన్‌లను గుర్తించి వాటిని బాధితులకు అందజేయడం జరుగుతుంది.




# రైతు భీమాను సద్వినియోగం చేసుకోవాలి

మొగుళ్ళపల్లి, జూలై 23, (ప్రభాతవార్త)

నూతనంగా భూములు కొనుగోలు చేసిపట్ట పాస్ పుస్తకాలు పొందిన రైతులు ప్రభుత్వము అందిస్తున్న రైతు భీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పీ. సురేందర్ రెడ్డి రైతులను సూచించారు. రైతు భీమా పథకంలో సభ్యులైన రైతుల వ్యక్తిగత వివరాలు చేర్పులు, మార్పులు కొరకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందన్నారు. అలాగే నూతనంగా రైతు భీమ పొందే రైతులు తమ వివరాలతో వచ్చే నెల 5వ తేది వరకు నమోదు చేసుకొనుటకు అవకాశం ఉందని తెలిపారు.

# రైతు వేదికల్లో ఋణ మాఫీ గ్రీవెన్స్ ఏర్పాటు

మహాముత్తారం, జూలై 23, (ప్రభాతవార్త)

ఋణ మాఫీ గురించి సందేహాలు ఉన్న రైతులు ఆధార్ కార్డుతో మీ గ్రామ సమీపంలోని రైతువేదికల్లో ఏఈఓ వద్ద వివరాలు తెలుసుకోవచ్చని మహాముత్తారం మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కొర్లకుంట, మాదారం, పోలంపల్లి, స్థంభంపల్లి, వజినపల్లి, ములుగుపల్లి, పోలారం శివారులో భూమి రైతులు స్థంభంపల్లి(అ) రైతు వేదిక సీఎంఏఈఓ. శివక్రిష్ణను, ముత్తారం, యామన్‌పల్లి, నిమ్మగూడెం, మీనాజీపేట, నర్సింగాపూర్, గండికామారం శివారు భూమిలో గల రైతులు మహాముత్తారం రైతువేదికలో ఏఈఓ పుష్పలతను బోర్లగూడెం, పెగడపల్లి, యత్నారం, సింగంపల్లి, కనుకనూర్, రెడ్డిపల్లి, గడ్డలపల్లి, రేగులగూడెం, స్థంభంపల్లి పీకే, పరిధిలోని భూమి గల రైతులు ఏఈడియుపి రైతు వేదిక బోర్లగూడెంలో సంప్రదించాలని కోరారు.

# రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలి

## -వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్

మల్హర్‌రావు, జూలై 23, (ప్రభాతవార్త)



మండల వ్యాప్తంగా 28 జూన్ 2024 లోగా నూతన పట్టాదారు పాస్‌బుక్ పొందిన 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గతంలో రైతు భీమా నమోదు చేయని రైతులు వారి యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని పేరు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాగితాలతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి (ఏఈఓ) గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు భీమా నమోదు చేయించుకోవాలని తెలిపారు. 5 ఆగస్టు 2024 ఆఖరి తేదిగా తెలిపారు.

# గవర్నమెంట్ లీడర్‌గా ఇందారపు శివకుమార్

మల్హర్‌రావు, జూలై 23, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారం శివకుమార్‌ను భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ శివకుమార్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మరియు సీనియర్ న్యాయవాది పిసిసి సభ్యులు శ్రీ వల్లూరి మధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా న్యాయవాద వృత్తికి గౌరవం పెరిగే విధంగా పనిచేస్తానని శివకుమార్ తెలిపారు.

# ఎంపీ చామల జన్మదిన వేడుకలు

తరిగొప్పుల, జూలై 23 (ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం మండలపార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలో మంగళవారం కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని గ్రామపార్టీల అధ్యక్షులు, పార్టీ సీనియర్‌నాయకులు, యువనాయకులు, అభిమాన సంఘాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

చెన్నారావుపేట, జూలై 23, (ప్రభాతవార్త)



మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 38మంది పదవతరగతి విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ మేరకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున భౌతిక రసాయన శాస్త్రం మెటీరియల్ పంపిణీ చేసినట్లు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పులి దేవేందర్, పిన్నింటి బాలాజీ రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తేజావత్ జయ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ కనబరిచాలని, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున గతంలో పాలిటెక్నిక్ పరీక్ష రాసిన విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారని తెలిపారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, మొగిలి, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె.మాధవి, రమాదేవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

రఘునాథపల్లి, జూలై 23 (ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వ్యవస్థాపక సభ్యుడు లయన్ మారజోడు రాజు జన్మదినం సందర్భంగా రీజియన్ చైర్మన్ లయన్ మార్యాల యాదిరెడ్డి నేతృత్వంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సేవా గుణం ఉండాలని ఆ ధ్యేయంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారు తమ కార్యకలపాలను సాగిస్తూ అందరికి స్ఫూర్తి నింపుతుందన్నారు. లయన్ మారజోడు రాజు తమ క్లబ్ వ్యవస్థాపక సభ్యుడు అని తాను ప్రస్తుతం అమెరికాలో ఉన్నప్పటికీ తన సొంత ఊరిలో అన్నదాన కార్యక్రమంను తన జన్మదినం సందర్భంగా చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జోన్‌చైర్మన్ లయన్ కూరెళ్ల ఉపేందర్ గుప్తా, అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్, క్లబ్ కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి రాజు, తాటి రవికుమార్, సురేష్, కర్ణాకర్, కడారి శ్రీనివాస్, దుద్దిళ్ల రాజేందర్, బ్రెసారెడ్డి, చింతకింది అశోక్ పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకు పేదల పక్షాన నిలబడుతా

## -నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జయశంకర్ ఫౌండేషన్

కాళేశ్వరం, జూలై 23, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఇప్పల బోరుకు చెందిన గంప గౌరయ్య ఇల్లు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇంటి గోడ కూలిపోగా గౌరయ్య భార్య గత ఐదు ఏళ్ల సంవత్సరాల క్రితం పక్షవాతంతో కాలు చెయ్యి పనిచేయకుండా ఇంటికే పరిమితం కాగా భర్త గౌరయ్య కూలి చేసుకుంటూ ఇంటిని పోషించుకునేవాడు ప్రమాద వశత్తు ఎడమ చేయి శాశ్వతంగా కోల్పోవడంతో వారి పరిస్థితులు దయనీయంగా మారడంతో అప్పటి నుండి గౌరయ్య కాళేశ్వరం దేవస్థానం వద్ద భిక్షాటన చేస్తూ అతని భార్యను పోషించుకుంటున్నాడు. అకాల వర్షాల కారణంగా ఇంటి గోడ కూలిపోవడంతో వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరు కావడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గౌరయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం అందించారు. భూపాలపల్లి జిల్లాలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చిన చివరి శ్వాస వరకు వారి పక్షాన ఉంటానని మారుతి అన్నారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, యూత్ ఇన్చార్జి చింతకింది రాజు, నేన్నాల మల్లికార్జున్, సంతోష్, పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షులుగా సత్యం

చెన్నారావుపేట, జూలై 23, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట ఆటో యూనియన్ అధ్యక్షులుగా బండారి సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సమావేశంలో సభ్యులంతా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా కంద కృష్ణారెడ్డి, సిద్ద ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సాదు రాజు, ప్రధాన కార్యదర్శిగా కొట్టం మోహన్, క్యాషియర్‌గా ఉప్పుల రాజు, జాయింట్ సెక్రెటరీగా అండ్రా చిన్నయ్యలు ఎన్నికయ్యారు. సభ్యులుగా సుంకరి చిరంజీవి, సింగారపు ప్రవీణ్, కందికొండ రాజు, కొరెడ్ల శివ, జంగిలి ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు. కాగా సలహాదారులుగా నాంపల్లి సంపత్, ముదురుకోళ్ల భిక్షపతిలు నియమితులయ్యారు.

# సాధికారత దిశగా నడిచేందుకు ఇందిరా మహిళా శక్తి తోడ్పాటు

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

సాధికరత దిశగా నడిచేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తోడ్పడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళలు సాధికారత, ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు 14 అంశాలలో వెంటనే ఏర్పాటు చేయగలిగే వాటిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అంశంపై



నిర్దిష్టమైన గడువు ఉండాలన్నారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు నివేదిస్తారని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్, లేబులింగ్ మార్కెటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన వివిధ అంశాలపై శిక్షణను వెంటనే అందించాలని ఆదేశించారు. రాభోయే మంగళవారం నాడు జిల్లాలోని అన్ని శాఖలు, బ్యాంకర్లు, సెర్ప్ సిబ్బందతో సమీక్ష నిర్విహిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజ, అడిషనల్ డీఆర్డీవో సుధీర్, డీపీఎం శ్రీకాంత్, ప్రకాష్, అనిల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు సైనికుల్లా పనిచేయాలి

**-జిల్లా ఎన్జిసి కన్వీనర్ ఎస్ శ్రీనివాసస్వామి**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ ఆధ్వర్యంలో ఏకోక్లబ్ పాఠశాలల విద్యార్థులకు ఎల్ఈ.డి. ట్యూబ్ లైట్ తయారీ, కంపోస్టు గుంతల నిర్వహణపై ఒక రోజు కార్యశాలను కేయూసి రోడ్ హనుమకొండలోని వికాస్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి, జిల్లా ఎన్జిసి కన్వీనర్ ఎస్.శ్రీనివాస్ స్వామి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఒకసారి వాడే ప్లాస్టిక్ సంచుల వినియోగం రోజు రోజుకు పెరిగిపోతున్నదని, అందువల్ల జరిగే పర్యావరణ విధ్వంసాన్ని విద్యార్థులు గుర్తించి తమ ఇంటి నుండే మార్పును తీసుకొని రాగలిగితే రేపటి ఆరోగ్యకర పర్యావరణం ఈ రోజు విద్యార్థులే అని అన్నారు. శక్తి వనరులను సద్వినియోగ, పొదుపులో భాగంగా విద్యుత్ వినియోగ ఖర్చును తగ్గించుకోవడం కోసం లేదు ట్యూబ్ లైట్లు దోహదం చేస్తాయన్నారు. మాస్టర్జీ విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ సంఘం రెడ్డి, సుందర్‌రాజ్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

## పించన్లను క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించాలి

**-హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త*

శాశ్వత వలసలపై పింఛను నిల్పదల పింఛన్లను క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆసరా పింఛన్ల పంపిణి, నిర్వాహణపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాఓల ఫించను పంపిణి, నూతన పింఛను ప్రతిపాదనలు, సదరం క్యాంపు నిర్వాహణ గుర్చి సమీక్షించారు. జిల్లాలో మొత్తం1,04,400 పింఛన్లు పోస్ట్ ఆఫీస్ ద్వారా బ్యాంకుల ద్వారా పంపిణి జరుగుతున్నదని అన్నారు.శాశ్వత వలసలపై పింఛను నిలుపుదల కాబడిన పింఛన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే బ్యాంకు ద్వారా వివిధ కారణాలపై నిలుపుదల కాబడిన ఫించన్లు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పీడీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాంసం విక్రయకేంద్రాల తనిఖీ

*తరిగొప్పుల, జూలై 23 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో గల రెండు మటన్‌షాపులు నాలుగు చికెన్‌షాపులను వెటర్నరీ డాక్టర్ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ మంగళవారం తనిఖీచేశారు. ఈ తనిఖీలో భాగంగా ట్రేడ్‌లైసెన్స్ కలిగి లేని వారి తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తగు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పందులు, కుక్కలను షాపు పరిసరాలలో రాకుండా జాగ్రత్తగా షాపులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని విక్రయించరాదని, చనిపోయిన వాటిని, వ్యాధులు సోకిన గొర్రెలు, మేకలు, కోళ్లను కోసి అమ్మకూడదని, ఆరోగ్యంగా ఉన్నవాటి మాంసం మాత్రమే విక్రయించాలని దుకాణదారులకు వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులను తీవ్రంగా నిరాశ పరచిన కేంద్రం బడ్జెట్

**టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ**

**జిల్లా ప్రధాన కార్యదర్శి పెండం రాజు**

*హనుమండ ఎడ్యుకేషన్, జులై 23, ప్రభాతవార్త :*



మంగళవారం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ ఉద్యోగులను తీవ్ర నిరాశపరచిందని టిఎస్ యుటిఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండం రాజు అన్నారు. మంగళవారం హనుమకొండ టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో రాజు మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సుమారు 48 లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిరు. కానీ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారి ఉద్యోగస్తులను కేంద్ర ప్రభుత్వం నిరాశ పరుస్తోందని ఈ సారి కూడా పాత పన్ను స్లాబుల విధానంలో ఎటువంటి మార్పులు చేయలేదని అలాగే 80 సీ పరిమితిని కూడా పెంచకపోవడం మమ్మల్ని తీవ్ర నిరాశపరచిందని అన్నారు. కేవలం కొత్త పన్ను విధానం స్లాబులను మార్చారు. కొత్త పన్నుల విధానంలోఎటువంటి మినహాయింపులు లేవు. దీనివల్ల ఉద్యోగస్తులు పాత పన్ను విధానంలోనే ఆదాయపన్ను చెల్లిస్తున్నారు. పన్ను చెల్లింపు దారులు అందర్ని ఎటువంటి లాభం లేని కొత్త పన్ను విధానం వైపు మళ్లించే విధంగా బడ్జెట్ ఉంది. పాత పన్ను విధానం స్లాబ్‌లో ఎటువంటి మార్పులు లేకపోవడంతో ఉద్యోగస్తులలో తీవ్ర నిరాశ కలిగింది. స్టాండర్డ్ డిడక్షన్ ఉద్యోగులకు 50 వేల నుండి75 వేలకు పెంచడం, పెన్షనర్లకు 15000 నుంచి 25 వేలకు పెంచడం కొంతలో కొంత ఊరట, బడ్జెట్లో తెలంగాణకు పెద్దగా కేటాయింపులు లేకపోవడం నిరాశ కలిగించిందని ఆయన అన్నారు.

## శాట్ చైర్మన్‌ను సన్మానించిన డివైఎస్‌వో అశోక్‌కుమార్

*ప్రభాతవార్త- సుబేదారి:*



రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్(శాట్) కే.శివసే నారెడ్డిని హనుమకొండ డివైఎస్‌వో గుగులోతు అశోక్‌కుమార్ ఘనంగా సన్మానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియం శాట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ కే.శివసేనారెడ్డి తెలంగాణ జిల్లాలోని డివైఎస్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫవో అశోక్‌కుమార్ శాట్ చైర్మన్‌కు హన్మకొండలోని క్రీడా వసతుల గురించి వివరించారు. ఇప్పటికే ఐదు క్రీడాంశాలలో రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేశామని చెప్పారు. వీటితో పాటు వివిధ క్రీడాంశాలలో ఫే అండ్ ప్లే కింది కోచ్‌లు పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధునాతన స్టేడియం అవసరమని సూచించారు. త్వరలో హనుమకొండ స్టేడియాన్ని విజిట్ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన శాట్ చైర్మన్ త్వరలో సందర్శిస్తానని తెలిపారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో జరిగే హనుమకొండ మండల సిపిఐ మొదటి మహాసభకు ఏశబోయిన శ్రీనివాస్ అధ్యక్షత వహించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం పక్కా ఇండ్ల నిర్మాణం కోసం దేశ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక పక్కా ఇల్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం




పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు కట్టించి ఇస్తామని తీవ్ర నిర్లక్ష్యం చేసినందు వల్లే అధికారం కోల్పోయిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయకపోవడంతో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యద్శి కర్ర బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, అశోక్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

-మండల కార్యదర్శిగా ఏశబోయిన శ్రీనివాస్....

హనుమకొండ మండల సిపిఐ కార్యదర్శిగా ఏశబోయిన శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో జరిగిన మండల మహాసభలో కార్యదర్శితో పాటు సహాయ కార్యదర్శిగా సుదర్శన్, గుంటి రాజేందర్, కోశాధికారిగా కుండె నర్సయ్య, 13మంది కార్యవర్గ సభ్యులు 31మంది మండల కౌన్సిలర్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కొత్తదనం లేని బడ్జెట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 23 ప్రభాతవార్త :*

మోడీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో అద్భుతాలుఏమీ లేవనే చెప్పాలని కేయూ ఆర్థిక నిపుణులు డాక్టర్ తిరునరి శేషు అన్నారు. 47.66కోట్ల రూపాయల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి కల్పనపై విద్యా ప్రమాణాల మెరుగుదలపై నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లుగా కనిపిస్తుందని, విద్య, నైపుణ్యాల అభివృద్ధికి 1.48లక్షల కోట్లు రూపాయలు కేటాయించడం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి ఉపాధి హామీ పథకానికి ప్రాధాన్యత ఇవ్వడం ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కేటాయింపులు సంతృప్తికరంగా లేవన్నారు. భవిష్యత్‌లో పెరిగే నిరుద్యోగానికి ద్రవ్యోల్బణానికి ఈ బడ్జెట్ కళ్లెం వేయలేకపోవచ్చునని గత బడ్జెట్ లాగా ఈ బడ్జెట్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపుల పరంగా అన్యాయం జరిగిందన్నారు. బీహార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇచ్చిన మోడీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు.

# జిల్లాలోనే తాడ్వాయి ఆశ్రమానికి కీర్తిప్రతిష్టలు





విద్యాబోధన, రాష్ట్ర క్రీడల్లో అగ్రగామిగా నిలవడం

ఆహ్లాదకరంగా చెట్లు

ఆరోగ్యంగా ఎదుగుతున్న బాలికలు

ఉపాధ్యాయుల బోధన, పీడి శిక్షణతో ఉన్నత విద్యదిశగా బాలికలు

పాఠశాల ప్రగతిపై ఐటిడిఏ పీవో అభింనదనలు

విద్యార్థుల అభివృద్ధి కోసం హెచ్‌డబ్ల్యూవో నిరంతర కృషి

***మేడారం, జూలై 22, ప్రభాతవార్త:***

ఈ ఆశ్రమ పాఠశాలకు జిల్లాలోనే కీర్తి ప్రతిష్టలు వస్తున్నాయి. విద్యా బోధనలోనే కాకుండా క్రీడల్లోనూ బాలికలు అందవేసిన చేయిగా అంచలంచెలుగా ఎదుగుతున్నారు. డివిజన్ స్థాయి నుండి రాష్ట్ర స్తాయిలో రాణిస్తున్నారు. 12 రకాల క్రీడల్లో 33 ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో క్రీడల్లో పాల్గొంటూ అధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ ప్రగతికి దోహదపడే ఉద్యోగాలు చేస్తున్నారు. విద్యా బోధన ప్రటిష్టం చేయడంతో జిల్లాలోనే ప్రధమ స్థానంలో నిలిచారు. ఉపాధ్యాయుల కృషి , సిబ్బంది పనితీరుతో పెంచిన మొక్కలు పచ్చని చెట్లుగా ఎదిగాయి. ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. విద్యార్థులు చెట్ల కింద చదువుకోవడం, ఆటపాటలతో ఆరోగ్యంగా ఉండటం ఎంతో ప్రతిభావంతులుగా ఎదుగుతున్నారు. అంతే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని సమకూర్చు తున్నారు. విద్యార్థుల బాగోగుల కోసం హెచ్‌డబ్ల్యూవో నిరంతరం పాటు పడుతున్నారు. పాఠశాల ఆవరణంతో హరితహారంతో ఆహ్లాదకరంగా ఉంది. రెండు రోజుల క్రితం ఐ టిడిఏ పీవో చిత్రా మిశ్రా సందర్శించారు. పాఠశాల సిబ్బంది పనితీరును చూసి అభినందించారు. విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఇస్తున్న శిక్షణను కొనియాడారు.

## రామప్ప దేవాలయం లీకేజీలను పరిశీలించిన ఆర్కియాలజీ అధికారులు

రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాలి

రిటైర్డు నిట్ ప్రొఫెసర్ పాండు రంగారావు

***వెంకటాపూర్, జూలై 23, ప్రభాతవార్త :***

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామ సమీపంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఇటీవల కురిసిన వర్షాలకు లీకేజీలకు గుర్రై కురుస్తుండటంతో పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి, దీనితో స్పందించిన ఆర్కియాలజీకల్ డీఈ చంద్రకాంత్ కాకతీయ హెరిటేజ్ ట్రస్టు వ్యవస్థాపక సభ్యులు, రిటైర్ నిట్ ప్రొఫెసర్ పాండురంగా రావు తో కలిసి మంగళవారం రామప్ప దేవాలయాన్ని పరిశీలించారు. దేవాలయం గర్భ గుడి తో పాటు మొత్తాన్ని పరిశీలించి ఎక్కడి నుండి నీరు లీకేజీ అవుతుందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగా రావు మాట్లాడుతూ రామప్ప దేవాలయం మరమ్మతులు చేసిన





తరువాత వర్షా కాలంలో ఒక్క నీటి చుక్క కురువ లేదని తెలిపారు. సింగరేణి బ్లాస్టింగ్‌ల కారణంగా రామప్ప దేవాలయంకు ప్రమాదం పొంచి ఉందని, రామప్ప దేవాలయాన్ని కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. దేవాలయంలో ఏర్పడ్డ లీకేజీలను త్వరలో మరమ్మతులు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు పురావస్తు శాఖ ఏఈ కృష్ణ చైతన్య, దేవాలయం ఈఓ బిల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బస్తాల్లోనే మాయమవుతున్న బియ్యం

***పరకాల-ప్రభాతవార్త:***

ఒకటేంటి ప్రతి వస్తువులో దగ, మోసం, కల్తీ జరుగుతూనే ఉన్నాయి.పాలు, నీళ్లు, ఉప్పు, పప్పు, కారం, నూనె, పెట్రోల్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి వస్తువులో వినియోగదారుడు ఏదో విధంగా మోసపోతూనే ఉన్నాడు.వ్యాపారులు చేస ఘరానా మోసాలకు వినియోగదారుడు దగా పడుతున్నాడు.కొంతబంది వ్యాపారులు అక్రమార్జనకు ఒడిగట్టి తెల్లారేసరికి లక్షాధికారిగా మారాలనే దుర్బుద్ధి వారి మెదళ్లను తొలవటంతో మోసాలకు అంతు లేకుండా పోతోంది.బియ్యం ధరలు చుక్కలంటడంతో కొంతమంది వ్యాపారులు కొత్త అవతారం ఎత్తి గుట్టు చప్పుడు కాకుండా వినియోగాదారుడికి అనుమానం రాకుండా ఘరానా మోసం చేస్తున్నారంటే ఆశ్చర్యం కలగకమానదు.వినియోగదారుడికి తెలియకుండానే జేముకు చిల్లుపెడుతున్నారంటే వారి తేలివితేటలు అమోఘం.సహజంగా మార్కెట్‌లో విక్రయించే బియ్యం 25కేజీలతో నింపి ఉన్న బియ్యం బస్తాలను ఎక్కువ మంది కొనుగోలు చేస్తారు.కానీ అక్కడే మనం మోసానికి గురవుతున్నామని వినియోగదారుడికి తెలియ కుండానే పట్టణంలోని కొంతమంది బియ్యం వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా ఘరానా



మోసాలకు పాల్పడుతున్నారు.రైస్ మిల్లర్ల నుండి బియ్యం వ్యాపారులు వివిధ బ్రాండ్‌ల పేరుతో కర్నూలు సోనా,సోనా మసూరి, బిపిటి సన్నా రకాల బియ్యాన్ని టన్నుల కొద్ది 25కేజీల బియ్యం బస్తాలు కొనుగోలు చేసి పట్టణానికి తీసుకొచ్చి హోల్‌సేల్, రిటైర్ పేరిట వినియోగదారులకు అమ్మకాలు సాగిస్తున్నారు. అంతవరకు బాగానే ఉంది.కానీ కొంతమంది వ్యాపారులు అత్యాశకు పోయి అక్రమార్జనే సంపాదనగా భావించి లక్షలు గడించాలని బరితెగించి మోసాలకు ఒడిగడు తున్నారు. 25కేజీల బియ్యం బస్తాలను మిల్లర్లే ప్యాక్ చేసి బియ్యం వ్యాపారులకు విక్రయిస్తారు. కానీ హోల్‌సేల్,రిటైర్ కొంతమంది బియ్యం వ్యాపారులు 25కేజీల బియ్యం బస్తాల ప్యాకింగ్ దారాన్ని ఒకవైపు తొలగించి అందులో నుంచి కేజీ నుండి 2కేజీల వరకు తస్కరించి గుట్టుచప్పుడు కాకుండా,ఏ విధమైన అనుమానం రాకుండా ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన బియ్యం సంచులు కుట్టే మిషన్‌తో తిరిగి యథావిధిగా అదే దారంతో ప్యాకింగ్ చేసి వినియోగదారులకు విక్రయిస్తూ హైటెక్ మోసాలకు పాల్పడుతున్నారు. ఇది తూనికల కొలతల శాఖ, విజిలెన్స్ శాఖ అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యకరం. ఇటీవల పరకాల పట్టణంలో ఒక బియ్యం వ్యాపారి నుండి 25కేజీల బియ్యం కొనుగోలు చేసిన వినియోగదారుడు ఎందుకో అనుమానం వచ్చి వెంటనే తూకం వేయించగా ఆ బస్తాలో సుమారు రెండు కేజీల బియ్యం తక్కువ వచ్చింది.అతను గొడవ చేయడంతో ఆ వ్యాపారి చేస్తున్న మోసం గుట్టురట్టుయిందని ఈ ప్రాంత వాసులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఆయా రకం బియ్యం కొనుగోలు చేసిన వినియోగదారుడు తనకు తెలియకుండానే ఒక్కొక్క రకం బియ్యం రకాన్ని బట్టి 25కేజీల బస్తాకి దాదాపు 124 రూపాయల వరకు తెలియ కుండానే కొనుగోలుదారుడు నష్టపోతున్నారు. నేటీ బిజీ లైఫ్‌లో వినియోగ దారుడు పట్టించు కోకపోవడం వల్ల వ్యాపారులు మోసాలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు దండు కుంటున్నారు. ఇంతా జరుగుతున్నా తూనికలు, కొలతల శాఖ అధికారులకు తెలియకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# ములుగు వార్త



## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

సిపిఐ జంపాల రవీందర్



**ములుగు, జూలై 23, ప్రభాతవార్త :** నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సిపిఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తగిన ప్రాధాన్యత కల్పించక పోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీకీ నిధులు లేవని, కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని, బడ్జెట్‌లో వివక్షత చూపడం మంచిది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మందిని గెలిపించిన ప్రజా సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు.

## శాంతించిన గోదావరి

ఊపిరి పీల్చుకున్న లోతట్టు ప్రాంత వాసులు



**ఏటూర్‌నాగారం, జూలై 23, ప్రభాతవార్త:** గోదావరి ప్రవాహం క్రమేపీ తగ్గుముఖం పట్టడంతో లోతట్టు ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ప్రవాహం సోమవారం రాత్రి 51 అడుగులు (15.720) రెండవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవహించడంతో వరద ప్రభావిత లోతట్టు ప్రాంత వాసులు ఎప్పుడేం జరుగుతుందోనని అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గడిపారు. ఎట్టకేలకు మంగళవారం ఉదయం నుండి గోదావరి శాంతించ డంతో వరద ప్రమాదం తప్పిందని పలువురు చర్చించుకుంటున్నారు. మంగళవారం రాత్రి 8. గంటలకు గోదావరి ప్రవాహం 48 అడుగులు (14.880) అడుగులుగా ప్రవహిస్తుండటంతో వరద ముంపు ప్రమాదం తప్పినట్లయింది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఏజెన్సీప్రాంత జన జీవనం హస్తవ్యస్థంగా మారింది. వాతావరణశాఖ హెచ్చరికలతో ఎగువున క కురిసిన భారీ వర్షాలతో గోదావరి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో రాష్ట్ర పంచాయతీరాజ్, స్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఎప్పటి కప్పుడు జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ గత అనుభవాల దృష్ట్యా ఎలాంటి నష్టం వాటిల్లకూడదని లోతట్టు ప్రాంతాల వాసులను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది.

## రైతులందరికీ రుణమాఫీ

-అర్హులైన రైతులు అధైర్యపడోద్దు

-రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మారినేని రవీందర్‌రావు

**పరకాల, జులై 23, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర రైతులకు రుణమాఫీ చేసిందని కాంగా కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదన్న విషయాన్ని హైదరాబాద్‌లోని సెక్రటేరియట్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావుకు రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఆదివలాబాద్ డిసిసిబి చైర్మన్ బొజారెడ్డి, ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్‌లు వినతిపత్రం అందించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సానుకూలంగా స్పందించి రైతుల ఖాతాల్లో మిగిలిపోయిన రైతు రుణమాఫీ త్వరలో జరుగుతుందని ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని కార్యదర్శి పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మర్నాని రవీందర్రావు మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరి రైతులకు మాత్రం రుణమాఫీ జాబితాలో పేర్లు లేవని దీంతో రైతులు ఆందోళన గురవుతున్నారని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పెద్దపీట వేయాలి

**-ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి పెద్దపీట వేసి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ ఓంకార్ భవన్ నుండి గడ్డం నాగార్జున పత్రిక ప్రకటన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు నుంచి జరగబోయే తెలంగాణరాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలు యూనివర్సిటీలో గురుకులాలలో సంక్షేమ హాస్టళ్లలో మోడల్ స్కూల్ అనేక సమస్యలతో వెనుకబడి ఉన్నాయని వీటికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కేంద్ర బడ్జెట్ కాదు... బీహార్-ఆంధ్ర బడ్జెట్‌లా ఉంది

**-జంగా రాఘవరెడ్డి**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు తెడ్డు చూపిన మోడీ ప్రభుత్వం తెలంగాణలో 8 ఎంపీలు గెలిపించినందుకు బడ్జెట్లో నిధులేమైన కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజల నోట్లో మోడీ ప్రభుత్వం మట్టికొట్టిందని ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మండిపడ్డారు. ఆశించింది ఎంతో కానీ దక్కింది గుండు సున్నా అని అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై జంగా రాఘవరెడ్డి స్పందిస్తూ బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బిజెపి కుటిల నీతికి నిర్శనమన్నారు. రూ.48లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం చూస్తుంటే కుర్చీ బచావో బడ్జెట్‌లా అర్థమౌతోందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీలవ ఈ బడ్జెట్‌లో కూడా అతిగతి లేదన్నారు. ములుగు గిరిజన యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ... కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేకపోవడంతపై ఈ ప్రాంత బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తెలంగాణ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకునివస్తారని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఐఐఎం సహా నేషనల్ ఇనిస్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలలో తెలంగాణకు వివక్ష చూపి అన్యాయం చేశారన్నారు. బిజెపి తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో బడ్జెట్ అన్యాయం చేసిన బిజెపిని బొంద పెట్టడం ఖాయమన్నారు.

## తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా డా.తాళ్ల జయంత్‌గౌడ్ నియామకం

*ప్రభాతవార్త-సుబేదారి:*



తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా డా.తాళ్ల జయంత్‌గౌడ్‌ని నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంగాని యాదగిరి గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి డా.తాళ్ల జయంత్‌గౌడ్‌ని గుర్తించి తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ కార్యక్రమంలో డా.తాళ్ల జయంత్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి, తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమం కోసం, గౌడలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగానికి కృషి చేస్తానని, నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బొంగాని యాదగిరిగౌడ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మార్క అనిల్, కుమార్‌గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్‌గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్, బుర్ర శ్యామ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ నిర్మాణమే ధ్యేయంగా బడ్జెట్

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*



వికసిత్ భారత్ నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ ఉపాధి, అంత్యోదయ అభివృద్ధే లక్ష్యంగా మోడీ బడ్జెట్ ఉందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మరెడ్డి అన్నారు. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట ఈ బడ్జెట్ ద్వారా వేశారని, మహిళా, రైతు, నిరుద్యోగ, యువతకు అండగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని గ్రామీణాభివృద్ధికి మరింత ఊతం, ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని పిఎం- అవాస్ యోజన పథకానికి భారీ ఎత్తున నిధులు కేటాయించినందుకు మోడికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో ఎన్డీయే నేతృత్వంలో మోది ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టి దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, వారికి పన్ను ఆదా ప్రకటించిందన్నారు. విధీ వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఈ రోజు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సబ్‌కే సాథ్ సబ్ కా వికాస్‌లో భాగంగా పేదలకు శక్తివంతం చేయడం రైతుల ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేదల కోసం ఒక కోటి పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి 10లక్షల కోట్ల పెట్టుబడిని కేంద్ర బెడ్జెట్‌లో ప్రతిపాదించిందన్నారు. యువత కోసం నాలుగు కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేసిందన్నారు. అన్నదాతల కోసం వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.5 లక్షల కోట్లు బడ్జెట్లో పెట్టారని, మహిళలు, బాలికలకు లబ్ది చేకూర్చే పథకాలకు రూ. 3లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు చేసిందన్నారు. పన్ను చెల్లింపుదారుల ఉపశమనం కల్పించేలా... పన్ను స్లాబ్‌లను మార్చింది. పెరిగిన స్టాండర్డ్ డిడక్షన్ ద్వారా 4కోట్ల మందికి మేలు జరుగుతుందన్నారు.

## దొడ్డికొమురయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర

**- కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్**

*జనగామ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త) :*

తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డికొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా దొడ్డికొమురయ్య సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు. మంగళవారం కురుమవాడలోని కురుమసంఘం భవనంలో సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా చైర్మన్ బాల్దె మల్లేశం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కర్రె శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అన్నికులాలు, మతాలను ఏకతాటిపైకి తెచ్చి దొడ్డికొమురయ్య సినిమా తీయడమనేది ఒక చరిత్ర అన్నారు. అనంతరం దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం అంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాలను అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డికొమురయ్య చిత్రాన్ని అన్నికుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ప్రతీ జిల్లానుంచి 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా దొడ్డికొమురయ్య చరిత్రను సమాజానికి తెలియచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. దొడ్డికొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దె మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోని అన్నికుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని, అన్ని కులాల సహజత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసందర్భంగా సినిమా నిర్మాణానికి గాను సహ నిర్మాతలుగా రాపోతుల యాదగిరి, నల్ల యాదగిరి, దిగోజు సాంబయ్యచారి, శాలివాహన కుమ్మరిసంఘం, ఐల రాములు చేరారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కో చైర్మన్‌గా దిగోజు నరసింహాచారి, జిల్లా కన్వీనర్‌గా రాపోతుల యాదగిరి, జిల్లా కో కన్వీనర్‌గా నిడికొండ రాములు, కమిటీ సభ్యులుగా మైలారం వెంకటేశం ఎన్నికయ్యారు.



## వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో పూర్తి చేయాలి

**-కలెక్టర్ ప్రావీణ్య**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



వనమహోత్సవంలో భాగంగా ఆగస్టు 15వ తేదీ లోపు మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లాలో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక శాఖ హార్టికల్చర్, నీటిపారుదల శాఖ, విద్యాశాఖ, రహదారులు భవనముల శాఖ, ఇతర శాఖలకు విధించిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. డిఆర్‌డిఎ ద్వారా ఈజీఎస్ స్కీం పథకం ద్వారా మున, ఫామ్ ఆయిల్ తోటలు వేసుకునేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖ వారు పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పూర్తి చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ గ్రామీణ ప్రాంతాల్లో మండలానికి ఒక చెరువును, పట్టణ ప్రాంతాల్లో ఒక చెరువును గుర్తించి మొత్తం 12 చెరువుల వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు. ఆర్అండ్‌బి వారు మొక్కల నాటుటకు 74 కిలో మీటర్లు గుర్తించారు. ఈ రహదారుల పక్కన మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఏ పీడీ నాగపద్మజ, ఆర్అండ్‌బిఈఈ సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దాతల సాయంకోసం ఎదురుచూస్తున్న అధ్యాపకుడు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 23 (ప్రభాతవార్త) :*



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నలంద డిగ్రీ కళాశాల నిరుపేద గణిత అధ్యాపకుడు తాటిపాముల తిలక్ కు కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని తోటి గణిత అధ్యాపకులు కలిసి లక్షరూపాయలు ఆర్థిక సాయంను సమకూర్చి మంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చేతుల మీదుగా తిలక్ కుటుంబానికి అందచేశారు. తిలక్ తండ్రి తన 18వ ఏటా మరణించగా, తనకు తోడు నీడలా ఉన్న తమ్ముడు రెండునెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. తన తల్లి కోటీశ్వరి (62)కు తన కుమారుడి వైద్య ఖర్చులు, తనకు సేవలు చేయడం కష్టంగా మారింది. ఈ బాధాకరమైన దీనస్థితిలో ఉన్న తిలక్ కుటుంబానికి అండగా నిలబడడం కోసం కాకతీయ యూనివర్సిటీ గణిత అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ టి.నాగయ్య తిలక్‌మిత్రులు సతీష్, యాకూబ్‌పాషా కేయూ గణిత విభాగ సీనియర్ ఆచార్యులు, రిజిస్ట్రార్ ఆచార్యపి.మల్లారెడ్డి సహాయ సహకారాలతో లక్ష రూపాయలను రాష్ట్రంలోని అధ్యాపకుల ద్వారా సేకరించారు. మంగళవారం తిలక్ ఆరోగ్యపరిస్థితిని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. ఇంతటి నిరుపేద కుటుంబంలో ఉన్న తిలక్‌కు రేషన్‌కార్డు కూడా లేకపోవడం బాధాకరమైన విషయమని ఎమ్మెల్యేకు విన్నవించారు. అధ్యాపకులు ఎమ్మెల్యే మురళీనాయక్‌ను తిలక్ కుటుంబానికి ఆర్థికంగా సహాయసహకారాలు అందించాలని కోరారు. వృత్తిరిత్యా డాక్టర్ అయిన మురళీనాయక్ త్వరలో తిలక్‌కు మెరుగైన వైద్యంకోసం ప్రయత్నంచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు డా.టి.నాగయ్య, అధ్యాపకులు సతీష్, రమేష్, యాకూబ్‌పాషా, నరేష్, భాస్కర్, నరహరి, యుగంధర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపుపైనే సీతక్క నజర్.....!

**గత నష్టం రాకుండా అధికారులే పరిశీలించాలి**

**ముంపు ప్రాంతాలకు ముప్పు ఆకుండా అలర్ట్ చేయండి**

**గతంలో కోలుకోలేని నష్టం జంపన్నవాగు ప్రవాహంతో చవిచూశాం**

**ఈసారి ఆ విధంగా ప్రజలు సురక్షితంగా ఉండాలి**

**అన్ని శాఖల అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు**

మేడారం, జూలై 23, ప్రభాతవార్త:

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంత మంతా వరదలతో ముంచెత్తింది. గ్రామాలు ముంపుకు గురి కాకుండా దృష్టి పెట్టాలని స్త్రీ ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా ముంపు గ్రామాల్లోని మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మేడారం వెంగళాపురం, నార్లాపురం, ఊరట్టం గ్రామాల్లో పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు కూడా ముంపు ప్రాంతాలపై దృష్టి పెట్టి అప్రమత్తంగా ఉండాల న్నారు. అంతే కాకుండా జంపన్న వాగు వరద ప్రవాహంతో గత ఏడాది భారీ నష్టాన్ని చవి చూశామన్నారు. వాగు ఉప్పొంగి చుట్టు పక్కల పరిసర గ్రామాలు ముంచెత్తి సమ్మక్క, సారలమ్మ గద్దెలను దాటి వరద నీరు ఊరిలోకి వచ్చిందన్నారు. గిరిజనులు, గిరిజనేతర ప్రజలు నష్టాన్ని చవి చూశారు. ఈ సారి ఆ విధంగా కాకుండా ప్రజలు సురక్షితంగా ఉండే విధంగా పోలీస్ అధికారులు, జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.



మండల స్పెషల్ ఆఫీసర్లు, నీటి పారుదలశాఖ అధికారులు ముంపు ప్రాంతా లను పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ఒక వేళ ముంపు ప్రాంతానికి గురైతే తక్షణ సహాయ చర్యలు చేపట్టా లన్నారు. దొడ్ల, కొండాయి గ్రామాలు సైతం గతంలో భారీ నష్టాన్ని చవి చూశాయన్నారు. ఈ సారి కూడా వర్షాలు అదే తరహాలో కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంతో ఆర్డిఎఫ్ బృందాలు, నాటు పడవలను అందుబాటులో ఉంచడం వల్ల తక్షణ చర్యలు చేశామన్నారు అన్ని శాఖల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదన్నారు. ప్రజలక్షేమం అధికారుల లక్ష్యంగా పని చేయాలన్నారు. మంత్రి సీతక్క వెంట ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ శబరీష్,డీఎస్పీ రవీందర్, అధనపు కలెక్టర్ శ్రీజా, ఓఎస్డి రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ అప్పయ్య, తహసీల్దార్లు, నీటి పారుదలశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పస్ర, తాడ్వాయి పోలీస్ అధికారులు న్నారు.

# రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని రైతులకు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని 398ఎరువుల దుకాణాలలో లక్ష్యాలకు అనుగుణంగా ఎరువులను సిద్ధంగా ఉంచుకోవాలని నిత్యం ఎరువుల స్టాక్ తనిఖీ చేయాలని, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఎరువుల పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసా గించాలని ఎమైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంటలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్దేశించిన జిల్లా లక్ష్యం 4వేల ఎకరాలు కాగా ఇప్పటివరకు 630ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, ఉద్యానవనశాఖ



అధికారులు చర్యలు చేపట్టాలని లాభాలు వచ్చే పంటల వైపు మొగ్గుచూపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతినిత్యం ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తూ ఉండాలని తద్వారా నకిలీ ఎరువులు, విత్తనాలు ఉత్పత్తి కాకుండా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.అభిమన్యుడు, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్,జూలై23,ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళ వారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు పాఠశాలలోని డార్మెటరి, భోజనశాల, స్టోర్‌రూం, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాదులు రాకుండా అప్రమత్తంగా చూడా లన్నారు. వసతిగృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదా రంను స్థానిక మున్సిపాలిటి సిబ్బందితో రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేయించుకోవాలని సూచించారు. పిల్లలు తిన్న తర్వాత మిగిలిన ఆహారాన్ని మున్సిపాలిటి వారు రోజు తీసుకపోయే విధంగా చూడాలన్నారు. బాలికలు



రుతుక్రమ శుభ్రతను పాటించాలన్నారు. భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులను శుభ్రం చేసుకో వాలన్నారు. పిల్లల్లో ఎవరైనా అనార్యోగం భారిన పడితే వెంటనే వారిని యుపిహెచ్‌సికి లేదా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని హెడ్మాస్టర్, వార్డెన్‌లకు సూచి ంచారు. ఈ తనిఖీలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు నర్సయ్య, వార్డెన్ అనిత, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, అనుష, ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న ఆర్డీవో వాహనం

### -ఇద్దరి పరిస్థితి విషమం...

భూపాలపల్లి రూరల్, జూలై 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారి కొంపల్లి క్రాస్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. గాంధీనగర్ వైపు నుండి భూపాలపల్లి వైపు వస్తున్న భూపాలపల్లి ఆర్డీవో వాహనం ఓ ద్విచక్ర వాహనంపై వున్న పుల్లూరు రామయ్యపల్లికి చెందిన పర్స సంపత్, కొంపెల్లి గ్రామానికి చెందిన సదాలా ఎల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వాహనంలో ఉన్న అధికారులు క్షతగాత్రులను భూపాలపల్లి జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైనా చికిత్స కోసం వరంగల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం.



## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త



నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి లోని గైనిక్, పీడియాట్రిక్, డయాలసిస్, జనరల్ వార్డులలో తిరుగుతూ పరిస్థితులను పరిశీలించి, గైనిక్ వార్డులో జరిగిన ప్రసావాలా వివరా లను తెలుసుకొని సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని డాక్టర్లను కోరారు. ప్రతి రోజు రోగులకు అందిస్తున్న సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు.నూతనంగా నిర్మించిన ఆసు పత్రిలో డయాలసిస్ విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధి కారులను కోరారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరి టెండెంట్ గోపాల్‌ను ఆదేశించారు.దవాఖాన నిర్వహణకు సంబంధించిన రికార్డులు ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఫార్మసీని సందర్శించి మందుల స్టాక్ వివరాల రికార్డ్స్,ఈ ఔషధి మందుల పంపిణీ పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్, కళాశాల ప్రిన్సి పాల్ కిషన్ నాయక్, విభాగాల డాక్టర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఏవో విధులు అత్యంత కీలకం...

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



కలెక్టరేట్‌లో ఏఓ విధులు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహేష్ బాబు ఇటీవల ములుగు జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏవో మహేష్ బాబుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో పరిపాలన అధికారి పదవి చాలా కీలకమని అన్నారు. ఏఓ మహేష్ బాబు కలెక్టరేట్‌తో పాటు అన్నిశాఖలను సమన్వయం చేశారని అన్నారు.అందరితో కలి మిడిగా ఉంటూ సమన్వయంత విధులు నిర్వహించారని ఆయన కొని యాడారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ సంఘం అధ్యక్షులు శామ్యూల్, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డిపిఆర్వ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన అధికారి సంజీవరావు, డిఆర్డీఓ నరేష్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, ఎల్బిఎం తిరుపతి, విద్యాశాఖ అధికారి రాజేందర్, డిటీఓపిఓ జిల్లా గ్రౌండ్ వాటర్ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డాయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

ప్రభాతవార్త- బాలసముద్రం:

హనుమకొండ టిజిఎస్ ఆర్టీసి హనుమకొండ డిపోలో నేటి మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు డయల్ యువర్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రయాణికులు తమ యొక్క అభిప్రాయాలను నిర్ణీత సమయంలో ఫోన్ ద్వారా తెలియజేయవలిసిందిగా డిపో మేనేజర్‌ను కోరారు. జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలవరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట, పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాలను డిపో అభివృద్ధి, బస్సు సర్వీసుల కొరకై 9959226049కు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ ఒక ప్రకటనలో కోరారు.

# వికసిత్ భారత్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత లేదా?

**విద్య, వైద్యా రంగాలను, వేతన జీవులను నిరాశ పరిచిన బడ్జెట్**

**టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్**



*హనుమకొండ ఎడ్యుకేషన్, జూన్ 23, (ప్రభాతవార్త) :*

మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్ర నిరాశపరచందని వికసిత్ భారత్ లో విద్యా రంగానికి నిధులు కేటాయించకపోవడం వేతన జీవులకు తీవ్ర అసంతృప్తి కలిగించినదని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. మంగళవారం పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా హనుమకొండ టిపిటిఎఫ్ కార్యాలయంలో భోగేశ్వర్‌మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో విద్య, వైద్యం నిర్లక్ష్యం చేసిందని గత సంవత్సరం మొత్తం బడ్జెట్‌లో 2.61 శాతం కేటాయించి, ఈ సారి 48.25 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి ఈసారి 1,25,638 లక్షల కోట్లు మాత్రమే అంటే మొత్తం బడ్జెట్‌లో 2.59 శాతం కేటాయించడం దారుణమని అన్నారు. బడ్జెట్‌లో నిధులు 10 శాతం కేటాయించాలని జిడిపి లో 6 శాతం కేటాయించాలని 1964 లో కోఠారి కమిషన్, 1980లో జాతీయ విద్యా విధానం కూడా ప్రతిపాదించిన 2020 లో నూతన జాతీయ విద్యావిధానం స్పష్టం చేసిన అవిపిమి పట్టించుకోకుండా ఇంత తక్కువగా కేటాయించడం వలన విద్యార్థుల లో నైపు ణ్యాలు ప్రమాణాలతో కూడిన విద్య అందించ లేము. ఉపాధ్యాయులను నియమించ లేరు. నిధుల కొరక తో కొత్త విద్యా సంస్థలను స్థాపించి మరిన్ని విద్యా అవకాశాలను కల్పించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. మరిన్ని విద్యా అవకాశాలను కల్పించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. వైద్యా నికి గతంలో 1.89 శాతం ఉండగా ఇప్పుడు 1.85 వేల కోట్లకే పరిమితం చేయ డంతో ఉచిత విద్య వైద్యం అకటెక్కి పేదలకు అందుబాటులో లేకుండా పోతుంది. ఈ సారి ప్రతిపాదించిన కొత్త పన్ను విధానము ఏ విదంగా ఉపయోగం పడకుండా సగటు వేతన జీవులకు నిరాశ కలిగిస్తుంది. నిర్మాలా సీతారమన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్య తరగతి వేతన జీవులందరికి పన్ను పోటు తప్పిదని విమర్శించారు.

# పోలీస్‌స్టేషన్ కు వచ్చే బాధితలకు న్యాయం చేయాలి

**వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

*వరంగల్ క్రైమ్, జులై 23, (ప్రభాతవార్త) :*



పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ కమీషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ పూల మొక్కను అందజేసి



స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్‌లో విధులు నిర్వహించేసిసి కెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరా సిడిఫైల్స్ స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమీషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తుల సమాచారాని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, వరంగల్‌ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్‌పెక్టర్ గోపి, ఎస్ఐలు విఠల్, లచ్చయ్యతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో గంజాయి మత్తు పదార్ధాల నియంత్రణకై పటిష్టమైన చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో గంజాయి, మత్తు పదార్ధాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా॥ సత్య శారద పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిసిపి రవీందర్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్ధాల నియంత్రణపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో పటిష్ఠ నిఘా ఉంచి తరుచూ పెట్రోలింగ్ చేయాలని డిసీపీ రవీందర్‌కు సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ, ప్రభుత్వేతర కళాశాలల నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా బృందాలను ఏర్పాటు చేసి డ్రగ్స్ ఇతర వ్యసనాలకు లోనుకాకుండా చూడాలన్నారు. జిల్లాలో ఎలాంటి గంజాయి సాగులేదని పక్క జిల్లాలైన కొత్తగూడెం, డబ్బేట, దుమ్ముగూడ, చర్ల, వెంకటాపురంల నుండి దిగుమతి అవుతుందని ఇటీవల కాలంలో 800 కిలోల గంజాయి పట్టి కాల్చి వేయడం జరిగిందని డిసిపి రవీందర్ గారు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పై అంశాలను దృష్టిలో పెట్టుకొని అనుమానస్పద ప్రాంతాల నుండి రోడ్డు మరియు రైలు మార్గాల ద్వారా దిగుమతి అయ్యే అవకాశాలు ఉన్నందున రైల్వే స్టేషన్, బస్టాండ్లపై నిఘా వేసి అప్రమత్తంగా ఉండాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. జిల్లాలో పంట సాగుపై చేసే రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిన పెంచకుండా తగు తరహా తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమానం కలిగినట్లయితే అలాంటి రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా



దయాళ్‌కు సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాలైన ఉర్సు, శివనగర్, రైల్వే, బస్టాండ్ మరే ఇతర అనుమానస్పద ప్రాంతాలలో గంజాయి స్మగ్లింగ్ గంజాయి వ్యసనానికి అలవాటు పడుతున్న యువతి యువకుల స్థితిగతులను పసిగట్టి నట్లయితే ఈ టోల్ ఫ్రీ నెంబర్ 8712661111కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. పిర్యాదు చేసిన వారి సమాచారాన్ని గోప్యత ప్రమాణాలను పాటిస్తామని అన్నారు. జిల్లాలో ప్రజలు, మరియు అధికారులు ప్రతి ఒక్కరూ ఇట్టి విషయాన్ని గమనించి భావి భారత పౌరులను క్రమశిక్షణ మార్గంలో నడిపేందుకు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో ఏసీపి నర్సంపేట కిరణ్ కుమార్, ఏసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీ, ఫారెస్ట్ రేంజ్ అధికారి సదానందం, డ్రగ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ కానిస్టేబుల్ ని


## వరంగల్ వార్త

### తప్పులను సరి చేసేందుకే

# ప్రజా పాలన సేవా కేంద్రాలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*




ప్రజాపాలన దరఖాస్తులు తప్పులను సరిచేసేందుకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. మంగళ వారం ఐడిఓసి కార్యా లయం జి8, మొదటి అంత స్తులో ఏర్పాటు చేసిన పోర్టల్‌లో తప్పులను సరిచేయు విధానాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాలు మున్సిపల్ కార్యా లయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజలు సంక్షేమ పథకాలు లబ్ధికి ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్నారని, అట్టి లబ్దిదారులు దరఖాస్తుల్లో ఉన్న తప్పులను సరిచేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించి నట్లు ఆయన పేర్కొన్నారు ప్రజలు ఈ యొక్క సేవా కేంద్రాలలో ప్రజాపాలన దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శామ్యూల్, ఈడియం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందించాలని మహబూ బాబాద్ అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో అన్నారు. మంగళ వారం మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు, ఔట్‌పేషంట్స్, ఇన్‌పేషంట్స్, ల్యాబ్, ఫార్మసి రికార్డులను పరిశీలించారు. 102,108 సిబ్బం దితో మాట్లాడి వారి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసిబ్బంది 24గంటలు అందుబాటులో ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన టిఎన్‌జీవోస్

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ జిల్లా టిఎన్‌జీవోస్ యూని యన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టిఎన్‌జీవోస్ నేతలు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఐఎఎస్‌ని మర్యాద పూర్వ కంగా కలెక్టర్ కార్యా లయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన బదిలీలను ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం పాదర్శకంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్‌ని ఉద్యోగ సంఘాల నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి వనికల రాజు, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, లక్ష్మిప్రసాద్, జిల్లా సలీం, నాయకులు సురేష్, రాజేష్, ఖన్నా, రాజీవ్, అనూప్, ప్రణయ్, శ్రీనివాస్, వెంకన్న, అజీమ్, రఫీ, అశోక్, సుధాకర్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి

**-మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దేశ పార్లమెంట్‌లో ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతరామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపిందని మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వేకోచ్‌ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్శిటీ, బయ్యారం ఉక్కుపరిశ్రమ, అధిక నిధులు రాబట్టడంలో విఫలమైనందుకు వెంటనే కేంద్ర మంత్రులైన కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లతోపాటు బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. దేశంలో అన్ని ప్రాంతాలను రాష్ట్రాలను సమానంగా సమపాళ్లో చూడాల్సిన దేశ ప్రధాని ఆర్థికమంత్రులు ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు భయపడి పదవి కాపాడుకోవడానికి వారు కోరిన కోరికలు అన్నింటిని బడ్జెట్‌లో పెద్దసంఖ్యలో నిధులు కేటాయించడాన్ని విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుల తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకొని ఖండించి నిరసన తెలుపాలని సీపీఐ పార్టీ కోరుతున్నదన్నారు.

# అధికార దుర్వినియోగంలో జరిగిన కబ్జాలు బట్టబయలు

**- దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్లశ్రీరాములు**

*దేవరుప్పుల, జూలై 23 ప్రభాతవార్త :*



గత ప్రభుత్వంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి కబ్జాలు బట్టబయలు చేసినట్లు దేవరుప్పుల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు తెలిపారు. దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బంధువు అయినటువంటి రామ్మోహన్‌రావు అధికారం ఉందని ఇష్టానుసారంగా కెనాల్ కాల్వను కబ్జాచేసి కంచె నిర్మాణం చేశాడని ఆరోపించారు. అదేవిధంగా రామ్మోహన్‌రావు పొలంలోకి నిబంధనలకు విరుద్దంగా తూమును కూడా అక్రమంగా నిర్మించుకున్నాడని ఆరోపిస్తూ కంచె నిర్మాణం స్థలాన్ని మంగళవారం సందర్శించి ఈవిషయాన్ని ఏఈ విద్యాసాగర్‌కు చూపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నల్ల శ్రీరాములుతోపాటు జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ,ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యసజ్జన్‌నాయక్, రెడ్డిరాజుల రమేష్, దావెర అనిల్, ఎస్టీసెల్ యూత్ అధ్యక్షులు గుగులోతు నరేందర్, పల్లపు రవి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు కొంగరి ఉమేష్, నిమ్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన సేవ

*చిల్పూర్, జూలై 23 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామివారి కళ్యాణం, హోమం, అష్టదళపాద పద్మారాధన సేవను బంగారు పద్మాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణగా అరటిపండ్లతో అలంకరించినట్లు తెలిపారు. స్వామివారి దర్శనార్థం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌కాదు.. బీహార్ ఆంధ్ర బడ్జెట్‌లా ఉంది

*రఘునాథపల్లి, జూలై 23 ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేంద్ర బడ్జెట్ కాదని, బీహార్, ఆంధ్ర బడ్జెట్‌లా ఉందని మాజీ జడ్పీటీసీ మారజోడురాంబాబు మండిపడ్డారు. మంగళవారం మండలంలోని మంగలిబండతండాలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆశించి ఎంతో దక్కింది గుండుసున్నా అని, బడ్జెట్ మొత్తంలో తెలంగాణప్రస్తావన లేకపోవడం బీజేపీ కుటిల నీతికి నిదర్శనం అన్నారు. రూ.48లక్షల 21వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ కేవలం బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి కొన్నిరాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం చూస్తుంటే కుర్చీ బచావో బడ్జెట్‌లా అర్థమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35హామీలపై ఈ బడ్జెట్‌లో అతీగతి లేదన్నారు. ములుగు గిరిజన యూనివర్శిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్‌ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వేకోచ్‌ఫ్యాక్టరీ ఊసే లేకపోవడం ఈ ప్రాంత బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులు ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ఐఐఎంసహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ వంటి కేంద్ర జాతీయ సంస్థలలో తెలంగాణకు వివక్ష చూపి అన్యాయం చేశారన్నారు. సమావేశంలో నామాలబుచ్చయ్య, గడ్డమీది కిరణ్, ప్రకాష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రామచంద్రనాయక్, శివప్రసాద్ పాల్గొన్నారు.

# రహదారిపై గుంతలను పూడ్చివేయించిన పోలీసులు



*లింగాలఘణపురం, జూలై 23 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలంలోని పలుచోట్ల కొద్దిరోజులుగ పడుతున్న అధిక వర్షాలకు రహదారులపై గుంతలు ఏర్పడగా ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈసందర్భంగా లింగాలఘణపురం ఎస్ఐతోపాటు సిబ్బంది గుంతలకుమరమ్మతు చర్యలు చేపట్టారు. లింగాలఘణపురం మండలకేంద్రానికి నేషనల్‌హైవే హైదరాబాద్ వెళ్లే రోడ్డు ప్రధాన రహదారి నెల్లుట్ల బైపాస్ ఫ్లైవర్ దగ్గర రహదారిపై పెద్దపెద్ద గుంతలమయంకాగా, ప్రయాణీకులు ఇబ్బందులు గమనించిన లింగాలఘణపురం ఎస్ఐ రాజు స్పందించి సిమెంట్ కాంక్రీట్‌తో గుంతలను పూడ్చివేయించారు. ఈసందర్భంగా ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# బీజేపీ పక్షపాత వైఖరిని ఖండించాలి

*పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :*



పార్లమెంట్‌లో ఆర్థికశాఖమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి చూపినందుకు విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్శిటీ, బయ్యారం ఉక్కుపరిశ్రమ అధిక నిధులు రాబట్టడంలో విఫలమైనందుకు వెంటనే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లతోపాటు బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని ఎంఎల్‌పిఐ రెడ్‌ఫ్లాగ్ పార్టీ డిమాండ్ చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. దేశంలో అన్నిప్రాంతాలను సమానంగా చూడాల్సిన దేశ ప్రధాని ఆర్థికమంత్రులు ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బయపడి పదవికాపాడుకోవడానికి కోరిన కోరికలు అన్నింటిని బడ్జెట్‌లో పెద్దసంఖ్యలో నిధులు కేటాయించడాన్ని విభజన హామీలో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని,బీజేపీ రాష్ట్ర నాయకులు తెలంగాణ వ్యతిరేక వైఖరిని రాష్ట్ర ప్రజలు ప్రజాస్వామిక వాదులు అర్థంచేసుకుని ఖండించాలని తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సివిల్స్ ర్యాంకర్ ప్రణయ్

*జనగామ కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త :*



ఇటీవల విడుదలైన యుపీఎస్‌సీ ఫలితాల్లో ఐఏఎస్‌గా ఎంపికైన కొయ్యడ ప్రణయ్‌కుమార్ మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కలెక్టర్ పాలన, విధివిధానాలు ఎలా ఉంటాయి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే దానిపై కలెక్టర్‌తో చర్చించడం జరిగింది.

# నేడే భారత నాస్తిక సమాజం మహాసభలు

*పాలకుర్తి, జూలై 23 ప్రభాతవార్త :*



మూఢ నమ్మకాలు,మూఢ విశ్వాసాలు ప్రజలను పట్టిపీడిస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో భారత నాస్తిక సమాజం నాయకత్వంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ శాస్త్ర సాంకేతిక ఫలితాలను ప్రజలకు సేవచేస్తున్న సైంటిస్టుల త్యాగాలను కొనసాగిస్తూ వారి ఆలోచనలను ముందుకు తీసుకెళ్తూ గడిచిన ఐదు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ అనేక పోరాటాలు నిర్వహిస్తున్న భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు వరంగల్ వేదికగా నేడు (బుధవారం) జరగనున్నాయని భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మహాసభలకు భారత నాస్తిక సమాజ వ్యవస్థాపకులు అమరజీవి డాక్టర్ జయగోపాల్ కుమారులు కుమార్తె శ్యామల, జె.రవి తోపాటు తమిళనాడుకు చెందిన ద్రావిడ కజగం పార్టీ అగ్రనేతలు కుమారేషన్, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొ.కాసీం, విసికె తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బహుజన మేధావి ఉద్యమకారుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, తెలంగాణ పౌరహక్కులసంఘం నాయకులు గడ్డం లక్ష్మణ్, ప్రముఖ ప్రజాకళాకారుడు చుక్క రామనర్సయ్యలతోపాటు అనేకమంది నాస్తిక, హేతువాద ఉద్యమ కళాకా రులు హాజరుకానున్న ఈసభలను విజయవంతం చేయాలని కోరారు.

# కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా కుమార్‌గౌడ్

*రఘునాథపల్లి, జూలై 23 ప్రభాతవార్త :*



జనగామజిల్లా కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మంగళవారం మండలకేంద్రంలో జనగామ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకు న్నారు. చైర్మన్‌గా గంగిడి నరసింహారెడ్డి, మండల అధ్యక్షులుగా ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా మినుముల వెంకట్‌రెడ్డి, కౌడగాని మోహన్‌రావు, ఎండి.యాకూబ్, చీమలపాటి శ్రీనివాస్, కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా ఏదునూరి ఉప్పలయ్య, గాదె మహేందర్‌రెడ్డి, ఎండి.సర్వార్, తోటకూరి మల్లేష్, కోశాధికారిగా చీమలపాటి రవీందర్ జీ, కార్యనిర్వాహక సభ్యులుగా తోటకూరి అనిల్, రంగురాజు, బండికుమార్, నూనెముంతల యాకస్వామి, బిర్రు మధు, వంగ శ్రీనివాస్, ముప్పిడి సాంబ, భద్రయ్య, కదారి శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు.

# ప్లాసిక్ నిర్మూలన అవగాహన కరపత్రాలు ఆవిష్కరణ

నర్సంపేట, జులై 23, (ప్రభాతవార్త)

రాష్ట్ర మరియు జిల్లా వినియోగదారుల ఆధ్వర్యంలో ప్లాసిక్ మరియు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నిర్మూలన అవగాహన కరపత్రాలు ఆవిష్కరణ నర్సంపేట ఆర్డీఓ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఏఓ శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తితో వినాయకులను పూజించాలి కానీ ఆ పేరుతో ప్రకృతిని పాడు చేయవద్దు అన్నారు. ఇప్పటికే మానవజీవితంతో విడదీయరాని ప్లాస్టిక్ వాడకంతో బాటిల్స్, క్యారీ బ్యాగులు గ్లాసులు మొదలైన వాటిలోని ప్లాస్టిక్ నానో పాటికల్స్ మనుషుల శరీరంలో ఒక సంవత్సరానికి పావుకిలో ఇమిడి పోతున్నదని వాటివల్ల మనిషి శరీరంలో క్యాన్సర్, చర్మానికి రకానికి, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావడం అల్లే తల్లిపాలలో కూడా ప్లాస్టిక్ కలుషితమైపోయి శిశువుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుచున్నదని



మన సైంటిస్టులు ఎప్పుడో కనిపెట్టారు. దీనికి తోడు వినాయక విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల చెరువులోని చేపలు ఇతర జీవాలు పశుపక్షాదులు ఆ నీటిని వినియోగించుకున్నందుకు చాలావరకు అంతరించి పోతున్నాయన్నారు. భయంకరమైన రోగాల బారిన పడుతున్నాయన్నారు. కాబట్టి ఈ మాత్రం పర్యావరణాన్ని రాబోయే తరాలకు మనం పరిశుద్ధంగా అందించాలంటే ప్లాస్టిక్‌ను గాని ప్లాస్టర్ ప్యారిస్ విగ్రహాలను గాని వాడకుండా ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను, మట్టిలో కలిసే గుడ్డ సంచులను వాడాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఆర్డీఓ ఆఫీస్ సిబ్బంది, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల వారందరూ కలిసి కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్యాట్కో ఉపాధ్యక్షులు రతన్ సింగ్ ఠాగూర్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, హనుమకొండ విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయరావు, డిప్యూటీ తహసీల్దార్లు కట్ల కిరణ్, రాజా రేణుక, సీనియర్ అసిస్టెంట్స్ సంపత్, వజీర్, రషీద్, జూనియర్ అసిస్టెంట్ వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి

నర్సంపేట, జులై 23, (ప్రభాతవార్త)



విద్యాశాఖ మంత్రిని నియమించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని మంగళవారం నర్సంపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి కొమ్ముక రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 7నెలలు దాటిన ఇప్పటికీ విద్య రంగానికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం బాధాకరమన్నారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యారంగ సమస్యలు పేరుకుపోయనాయన్నారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో విద్యాశాఖ ఉండడం వలన పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు. అకడమిక్ ఇయర్ ప్రారంభమైన నేటికీ పుస్తకాలు విద్యార్థులకు అందలేదన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్యారంగం విధ్వంసానికి గురైంది ఆ అనుభవాల నుండి ప్రభుత్వం మేల్కొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ నాయకులు సాయి గణేష్, రవితేజ, సరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండల పంచాయతీ అధికారిగా పసరగొండ రవి

నల్లబెల్లి, జులై 23, (ప్రభాతవార్త)

నల్లబెల్లి మండలంలోని పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన కూచన ప్రకాష్ బదిలీపై రాయపర్తి మండలానికి వెళ్లగా అతని స్థానంలో ఖానాపురం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించిన పసరగొండ రవి బదిలీపై నల్లబెల్లి మండలానికి పంచాయతీ అధికారిగా వచ్చి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, జులై 23, (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డిఎంఅండ్‌హెచ్‌వో డా. వెంకటరమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన పరుచాలన్నారు. ప్రభుత్వ దావఖానాలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రికి రావాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు కార్యక్రమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్‌నర్సు సబిత తదితరులు పాల్గొన్నారు.

**చంద్రయ్యపల్లి, నారాయణతండా గ్రామాల్లో....**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో 86మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. నారాయణతండా గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించి 54మందికి అన్ని రకాల వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భరత్‌కుమార్, పృధ్విరాజ్, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం బుచ్చమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్‌టియు ఆశా యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నర్సంపేట, జులై 13, (ప్రభాతవార్త)







వరంగల్ జిల్లా ఆశా యూనియన్ (బిఆర్‌టియు అనుబంధ) నూతన జిల్లా కమిటీని ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షు రాలు ఆర్. సంతోష్, బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు, జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, ఉపాధ్యక్షురాలు పెండోట నాగమణి, ప్రధాన కార్యదర్శి గోలి సంధ్య, సహాయ కార్యదర్శి దుండి మహేశ్వరి, కోశాధికారి తడుగుల సంధ్య, కమిటీ సభ్యులుగా రాయపూర్ రామ, నీలం పద్మ పావనిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నిరంతరం ఆశల సమస్యల కోసం పని చేస్తామని మాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ఆశాలకు రాష్ట్ర జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండారి మంజుల, రాష్ట్ర నాయకులు భవాని, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు లేక పారిశుద్ధ్య కార్మికుల అవస్థలు

నర్సంపేట, జులై 23, (ప్రభాతవార్త)



వరంగల్ జిల్లా నర్సంపేట మున్సి పాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెల నుండి జీతాలు ఇవ్వకుండా కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ధర్మసమాజ్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షులు సంగాల శివకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సరైన సమయంలో జీతాలు అందక అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ అని సంబరాలు చేసుకుంటుంది, కానీ అసలు సెంటు భూమి లేని దళిత వర్గాలకు చెందిన మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకుండా అష్టకష్టాలకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల నిరుపేదలైన పారిశుద్ధ్య కార్మికుల కోసం డీఎస్‌పీ పోరాటం చేస్తుందన్నారు.

## దాతల సహకారంతోనే గుడి నిర్మాణం ప్రారంభమైంది

**-దేవాలయ అర్చకులు శివకృష్ణాచార్యులు**

చెన్నారావుపేట, జులై 23, (ప్రభాతవార్త)



మండలంలోని చెన్నారావుపేట గ్రామంలో కోనాపురం శ్రీలక్ష్మీనర్సింహ స్వామి వారి దేవాలయంలో దాతల సహకారంతోనే గుడి నిర్మాణ పనులు మొదలైందని ఆలయ అర్చకులు శివకృష్ణాచార్యులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం గుడి నిర్మాణం కోసం మరో ఇద్దరు దాతలు ముందుకు వచ్చారని వారిలో ఎద్ల బక్కారెడ్డి-కవిత రూ. 50వేలు, మండల మునిందర్-స్వాతి రూ. 20000 విరాళంగా అందించారు. వారికి కుటుంబ సభ్యులకి, ప్రతి ఒక్క దాతలకు ఎల్లవేళలా స్వామివారి అనుగ్రహం ఉంటుందని, వివిధ గ్రామాల ప్రజలను దాతలుగా ముందుకు తీసుకురావాలని ముఖ్య పాత్ర పోషిస్తున్న వివిధ దినపత్రిక విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు. దొంతి మాధవరెడ్డి, మండల అనిల్, గంధం నాగరాజు, హనుమాండ్ల మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులను కేటాయించాలి

నర్సంపేట, జులై 23, (ప్రభాతవార్త)

బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులను కేటాయించాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నర్సంపేటలోని భద్రకాళి ఒకేషనల్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు డిమాండ్ చేస్తూ పెండింగ్లో



ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంటను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని కోరారు. యూనివర్సిటీలకు పర్మినెంట్ విసిలను నియమించాలని కోరారు. లేనియెడల విద్యార్థులతో రాబోయే రోజుల్లో ఉద్యమ కార్యచరణ నిర్వహిస్తామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు అజిత శ్రీకాంత్, కళ్యాణ్, కల్పన, లావణ్య, రజిత, సుశీల, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టాలి

భూపాలపల్లి, జూలై23, ప్రభాతవార్త

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన చేపట్టాలని బీజేపీ ఓబీసీ మోర్చా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు దొంగల రాజేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి స్థానిక తహసీల్దార్‌కు బీసీ డిక్లరేషన్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టి వినతి పత్రం అందజేశారు. అనంతరం దొంగల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన విధంగా బీసీ కులగణన చేపట్టాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కులగణన చేసి బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా బీసీల రిజర్వేషన్‌లు పెంచుతామని ప్రకటించటం జరిగిందన్నారు. స్థానిక సంస్థలలో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతంకు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. బీసీ కులాల సమగ్ర అభివృద్ధి కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించు కునేందుకు, ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పది లక్షల రుణం అందించాలన్నారు. నాయకులు మాచనివేని రవీందర్, కంచం నరసింహామూర్తి, చెక్క శంకర్, తోట ఓదెలు, మనోహర్, శ్రీను, తిరుపతి, నాగరాజు, కుమార్ తదితరులు పాల్గోన్నారు.



## ముందు జాగ్రత్తలతోనే వ్యాధులు దూరం

చెన్నారావుపేట, జులై 23, ప్రభాతవార్త



వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులు రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రం చెన్నారావుపేట, ధర్మతండాలో వైద్య శిబిరంలో మాట్లాడుతూ వ్యాధులు వ్యాపించిన తరువాత తగ్గించుకోవటం కంటే అవి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటం వలన వ్యాధులు రాకుండా ఉండవచ్చని సూచించారు. వర్షాలు పడుతున్నందున అంటు వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నదని వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంఇ మందులు పంపిణి చేయాలని సూచించారు. ఈ సందరనంగా రెండు వైద్య శిబిరాలలో వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్, సిహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్లు రామెల్, సువార్త, వైద్య సిబ్బంది, పుష్పలత, కాంతి, సరిత, సురేందర్, సరియ, పంచాయతీ కార్యదర్వులు సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నెక్కొండ, జులై 23, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించు నర్సంపేట నియోజకవర్గ స్థాయి సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలసి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ నెక్కొండ మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్య వాదుల కబందహస్తాల్లో బందీగా ఉన్న భారతదేశ విముక్తి కోసం పొత్తిళ్లలో పిడికిలి బిగించి అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లో పురుడు పోసుకున్న సీపీఐ పర్టీ దేశ స్వాతంత్ర్య అనంతరం కూడు గూడ్డ నీడ పేద ప్రజలకు కావలసిన మౌళిక వసతుల కల్పన కోసం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలపై పోరాటం చేస్తూ ప్రజల్లో నిలబడ్డపార్టీ సిపిఐ పార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనను ఎదురొడ్డి గడిలను బద్దలు కొట్టి పదిలక్షల ఎకరాల భూమిని దొర భూస్వామి పెత్తందారుల నుండి పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని మలిదశ ఉద్యమంలో అగ్రభాగాన నిలబడి పోరాడిన పార్టీ సిపిఐ పార్టీ అని రాభోయే కాలంలో అన్యాయం ఎక్కడ జరుగుతంది అక్కడ ఎర్రజెండా ఉంటుందని ఆయన అన్నారు నర్సంపేట నియోజకవర్గం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నెక్కొండ మండల కారయదర్శి కందిక చెన్నకేశవులు, సిపిఐ నాయకులు మియాపురం గోవర్ధనచారి, మైదం యాదయ్య, కృష్ణరవి, రాజు, రాజేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మూడ నమ్మకాలను నమ్మి మోసపోవద్దు

దుగ్గొండి,జులై 23, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు మూడ నమ్మకాలను నమ్మి మోసపోవద్దని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో మంగళవారం జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువకులు గంజాయి, డ్రగ్స్, గుట్కా, మత్తుపదార్థాల భారిన పడవద్దన్నారు. గంజాయి అమ్మినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్, మూడనమ్మకాలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్‌రాజ్, నారాయణ, చిరంజీవి, రంజిత్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, జులై 23, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం శ్రమించాలని చందర్‌నాయక్‌ను డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం ఆ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసినా ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, అన్న లింగన్న, బూసాని రమేష్, కొంకీస విఘ్నేష్, బానోతు చిన్న, సప్తగిరి, సందీప్, నూతనకంటి శ్రీనివాస్, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా

**-కాంగ్రెస్ నాయకులు పాలాయి రవికుమార్**

నర్సంపేట, జులై 23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అనే కంటే ఆంధ్ర, బీహార్ బడ్జెట్ అంటే బాగుండేదని బడ్జెట్లో తెలంగాణకు పెద్ద గుండు సున్నా బిజెపి ప్రభుత్వం పెట్టిందని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ చూసే లేదు. కాజీపేట రైల్వే కోచ్ లేకపోవడం తెలంగాణపై బిజెపి ప్రభుత్వానికి ఉన్న ప్రేమ అర్థమవుతుందన్నారు. ఈ బడ్జెట్‌పై తెలంగాణ బిజెపి నాయకులు తెలంగాణ ప్రజలకు ఏం సమాదానం చెబుతారన్నారు.

# జయశంకర్ వార్త

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ**

## ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, జూలై23, ప్రభాతవార్త



భారతీయ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) ఆవిర్భావ వేడుకలు భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా యూనియన్ పతాకంను వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ 1955 జూలై 23న మద్యప్రదేశ్ భూపాల్‌నగరంలో ఆవిర్భవించిన బీఎంఎస్ ఈ జూలై నాటికి 69 సంవత్సరాలు పూర్తి చేసుకొని 70 సంవత్సరాలు అడుగిడుతున్న క్రమంలో ఆవిర్భావ వేడుకలను నిర్వహించటం జరుగుతుందన్నారు. దేశం పట్ల అంకితభావంతో ఉన్నప్పుడు కార్మికులలో దేశభక్తి నిర్మాణం జరుగుతుందన్నారు. కార్మికులలో దేశభక్తిని నింపి వారిలో జాతీయతా భావాన్ని పెంపొందించి తద్వారా దేశ సేవలో అంకితం కావాలని కోరారు. దేశంలో బీఎంఎస్ రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్న కార్మిక సంఘం అని నిరంతరం కార్మిక సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, పాంద్రాల మల్లేష్, సట్కూరి శ్రీనివాస్, రాసకట్ల నర్సింగరావు, మూల రఘుపతిరెడ్డి, పని రమేష్, అల్లం శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాజు, రాజన్న, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, అన్నం శ్రీనివాస్, మారం లక్ష్మణ్, సమ్మయ్య, గణేష్ తదితరులు పాల్గోన్నారు.

## మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

భూపాలపల్లి, జూలై23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యత కలిగిన సేవలను అందించటం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు సూపరెండెంట్ బి మల్సూర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న భూపాలపల్లి, ములుగు జిల్లాలలో కెపాసిటర్ బ్యాంకులు 80 ఏర్పాటు చేసినట్లు, ఇంకను కెపాసిటర్ బ్యాంకులు 12 అమర్చుతామని వెల్లడించారు. వోల్టేజిలో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతకానే కెపాసిటర్ బ్యాంకులు దోహదపడతాయని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తుందన్నారు. సబ్‌స్టేషన్‌లలో ఎంవిఏఆర్ కెపాసిటర్‌లు పెడుతున్నామని, అలాగే 11 కేవి లైన్లలో 600 కేవిఆర్ కెపాసిటర్‌లు అమర్చుటం వలన పవర్ ఫాక్టర్ మెరుగుపడుతుందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లకు లో వోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్‌లు సహకరిస్తాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగుపరచటానికి కెపాసిటర్ దోహదం చేస్తాయని, పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవటానికి ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

## ఘనంగా అమ్మమాట అంగన్వాడి బాట

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త



మండలం లోని రామచంద్రా పురం-1,2, కొత్తతండా సెంటర్లో ఘనంగా అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటలతో విద్యను అంగన్వాడి కేంద్రంలో అందించనున్నామని పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామస్వామి, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడి టీచర్లు, ఆశాకార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలకు అధిక నిధులివ్వాలి

**-ఎమ్మెల్యేకు విన్నవించిన విలీన గ్రామ నాయకులు**

మహబూబాబాద్,జూలై23,ప్రభాతవార్త

మున్సిపాలిటిలో విలీన గ్రామాలకు అధిక నిధులివ్వాలని ఆయా గ్రామాల నాయకులు శంతన్‌రామరాజు, కౌన్సిలర్ భూక్య రవికుమార్, షేక్ పాషాలు అన్నారు. మంగళవారం సంబంధిత వినతిపత్రాన్ని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2018లో మున్సిపాలిటిలో విలీనమైన శనిగపురం, బేతోలు, ఈదులపూస పల్లి, గాంధీపురం, అనంతారం, జమాండ్లపల్లి గ్రామాలను అభివృద్ధి చేయడంలో గత బిఆర్‌ఎస్



పాలకులు, ప్రస్తుత మున్సిపాలిటి బిఆర్‌ఎస్ పాలకమండలి పూర్తిగా విఫలమైందన్నారు. రోడ్లు, డ్రైనేజి, విద్యుత్ తదితర మౌళిక వసతుల కల్పనలో విఫలమైయ్యారని ఆరోపించారు. పేరుకు మున్సిపాలిటి అయినా గత ఐదేండ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి పరుచాలని ఎమ్మెల్యే కోరగా స్పందించిన ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల అనంతరం విలీన గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నేతాజి, గుగులోతు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై తిరుపతిని కలసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్సై కోయిల తిరుపతిని మంగళవారం బయ్యారం ప్రెస్‌క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జర్నలిస్టులు, పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని, ప్రజలకు మంచి సర్వీసు ఇచ్చేందుకు ప్రెస్‌క్లబ్ తోడ్పాటు అందించాలన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రచ్చ చంద్రమౌళి, వ్యవస్థాపకులు నాయిని ఇంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు జిలాని, వినయ్, వెంకట్రావు, మునేందర్, కపిల్, ప్రకాష్‌రెడ్డి, స్వామి, సంపత్, వెంకటేశ్వర్లు, మంగు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పరిశీలన

బయ్యారం,జూలై23,ప్రభాతవార్త



మండలంలో పసుల వెంకన్న వెదజల్లే పద్ధతిలో నాటిన పొలాన్ని మంగళవారం కెవికె మల్యాల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బి.క్రాంతి, రాంబాబు, నీలం కిషోర్, మండల వ్యవసాయ అధికారి రాంజిలు సందర్శించారు. విత్తనాలు వెదజల్లి 30రోజులు కావొస్తుండడంతో రైతు వద్ద నుండి పూర్తి వివరణ తీసుకొని వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. కలుపు నివారణ సమస్యను ఎలా అదిగమించవచ్చో రైతులకు శాస్త్రవేత్తలు తెలిపారు. కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యాన్ని ఎలా చేపట్టాలో రైతులకు వివరించారు. అలాగే బంజరతండాలో అజ్మీర సక్రు మిర్చినారును పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు మిరపనారు చనిపోతుందని తెలుపగా బ్లూ కాపర్ లీటర్ నీటిలో మూడు గ్రాముల చొప్పున లేదా రిడోమిల్ లీటర్ నీటిలో రెండు గ్రాముల చొప్పున ప్లాంటోమైసిన్ పంపుకు పది గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు.

## 26న జాబ్‌మేళా

మహబూబాబాద్,జూలై23,ప్రభాతవార్త

జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 26న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్ కంపెనీలో లోన్ ఆఫీసర్‌గా పనిచేయుటకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే వారు 18నుండి 28సంవత్సరాల వయస్సు కలిగి ఉండి ఇంటర్, డిగ్రీ ఆపైన విద్యార్హత కలిగిన అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయంలోని 25లో తమ విద్యార్హత సర్టిఫికెట్‌లు, బయెడేటాతో హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు కంపెనీ హెచ్.ఆర్ అక్బర్ 8121021645 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలతోనే రైతులకు మేలు

**-రైతుల ఐక్యతతోనే అధిక లాభాలు**

**-నాబార్డ్ ఏజిఎం చంద్రశేఖర్**

మరిపెడ,జూలై23,ప్రభాతవార్త



రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో రైతులకు లాభం చేకూరుతుందని నాబార్డు ఏజిఎం చంద్రశేఖర్ అన్నారు. మంగళ వారం మండలంలోని లచ్చతండా గ్రామంలో నాబార్డు సహకారంతో స్పందన సొసైటి ద్వారా శ్రేయోభిలాషి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎఫ్‌పివో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్స్, ఫెస్టిసీడ్స్, సీడ్స్ దుకాణాన్ని మరిపెడ మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్, స్పందన సొసైటి వ్యవస్థాపకులు సోమయ్యలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సంఘాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించే అవకాశం ఉందన్నారు. రైతులందరు ఐకమత్యంగా ఉంటేనే అధిక లాభాలు పొందవచ్చన్నారు. రైతులు కేవలం ఉత్పిత్తిమీదనే కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులు, వాటి మార్కెటింగ్‌పై దృష్టిపెట్టాలన్నారు. మార్కెట్‌ను బట్టి పంటలను సాగుచేయడం ద్వారా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయించే అవకాశం ఉందన్నారు. పంటల ఉత్పత్తుల విక్రయాలతో పాటు వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేసే పథకాల ద్వారా లబ్ధిపొందాలని భవిష్యత్తులో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కీలకంకానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి జిల్లా మాజీ కోఆర్డినేటర్ మేకల కృష్ణయ్య, శ్రేయోభిలాషి ఎఫ్‌సివో ఈసివో గుగులోతు నరేందర్, పాలకవర్గ సభ్యులు లక్ష్మణ్, పాపాలాల్, రెడ్డి, తిరుపతి, దేవిదాస్, రామలక్ష్మి, రామ్‌కుమార్, కీమ, జామ, రమేష్, బాలాజీ, బాలు, పరుశురాములు, బుచ్చిమల్లు, లింగయ్య, పర్షయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలను పూడ్చిన ఎస్సై జీనత్‌కుమార్

గార్ల, జులై23 ప్రభాతవార్త:



ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా రహదారిపై ఏర్పడిన గుంతలను ఎస్సై జీన్‌కుమార్ పోలీస్‌సిబ్బందితో కలిసి పూడ్చారు. జిల్లా ఎస్పి సుదీర్ రామనాద్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గార్లనుండి వయా మద్రిగూడెం మీదుగా ఖమ్మం వెళ్ళే రహదారిపై మద్రిగూడెంలోని కనకదుర్గమ్మ ఆలయం సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. రాత్రిసమయాల్లో గుంతలు మూలానా వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతారని, ప్రమాదాలబారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా గుంతలను పూడ్చడం జరిగిందని, వాహనదారులు రోడ్లపై ఏర్పడే గుంతలను చూసుకోవాలని ఈవర్షాకాలంలో వాహనాలు వేగాన్ని తగ్గించి నడపాలని, జాగ్రత్త పాటించాలని వాహదారులకు సూచించారు. పోలీస్‌సిబ్బంది మంగిలాల్, శ్రీనివాస్, తదితరులున్నారు.

## పాఠశాలల్లో ఉపాద్యాయులను సర్దుబాటు చేయాలి

**-జిల్లా విద్యాధికారి రామారావు**

మహబూబాబాద్ రూరల్,జూలై23,ప్రభాతవార్త



పాఠశాలల్లో అవసరం ఉన్నచోట ఉపాద్యాయులను సర్దుబాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్స్ లేనిచోట మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉన్నత పాఠశాలలో కాంపౌండ్‌లో ఉంచబడిన ఎంపిపిఎస్ పాఠశాలల్లో సంబందిత మెథడాలజి కలిగి ఉన్న టీచర్‌లకు వర్క్అడ్మినిస్ట్రేషన్ చేసేవిధంగా చూడాలన్నారు. అన్ని యూనియన్ లీడర్ల సహకారంతోనే వర్క్అడ్మినిస్టేట్‌మెంట్ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంఈవోలు పూల్‌చంద్, శ్రీదేవి, సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, ఎసిజి రాములు, ఏఎంవో అజాద్ చంద్రశేఖర్, డిఎస్‌వో అప్పారావు, ఎస్‌సి సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలి

మరిపెడ,జూలై23,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటి తహశీల్దారు రాజుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగ కార్మిక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు అర్హులందరికి తెల్లరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా, వృద్దాప్య,వితంతు, వికలాంగుల కొత్త పెన్షన్‌లు తక్షణమే మంజూరు చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. మున్సిపాలిటిలో సెంట్రల్‌లైటింగ్ పునరుద్దరించాలని, బురదమయంగా ఉన్న కాలనీల్లో సిసిరోడ్లు వేయించాలని, అంటువ్యాదులు ప్రబలకుండా వైద్యసిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం.డి అబ్దుల్ రషీద్, యాకన్న, అంజి, దయాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

కురవి,జూలై23,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇరుగు గదుల్లో నిద్రిస్తున్నారని పాఠశాలకు నూతన భవనాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సంఘం మండల అధ్యక్షుడు బానోత్ దేవానాయక్, కట్ల కృష్ణయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## జింకు సల్ఫేట్‌ను కాంప్లెక్స్ ఎరువులతో కలిపి వాడరాదు

గార్ల, జూలై 23 (ప్రభాతవార్త):



జింకు సల్ఫేట్‌ను కాంప్లెక్స్ ఎరువులతో ఎట్టి పరిస్థితుల్లోను కలిపి రాదని విడిగా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, కెవికె మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతికుమార్, రాంబాబు, కిషోర్,లు రైతులకు సూచించారు. మంగళవారం గార్ల,ముగ్గిగూడెం గ్రామాలలోని మిర్చి, ప్రత్తి నారుమడులను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మిఇర్చ నారుమడిలో మొక్కలు చనిపోకుండా కాపర్‌ఆక్సీక్లోరైడ్ 10లీ.లకు 30గ్రా., ప్లాంటోమైసిన్1గ్రా.తో కలిపి నారుమొక్కల మొదల్లో తడిచేటట్లు పోయాలన్నారు. ఆకులను కత్తిరించే పురుగుల నివారణకు తవుడు బెల్లం, మోనోక్రోటోఫాస్ మందును కలిపి ఉండలుగా చేసి నారుమడిలో చల్లాలని సూచించారు. మిర్చివేసే ముందు పచ్చిరొట్టపంటలైన పెసర, జీలుగు, జనుము వేసిన రైతులు 45రోజులకు భూమిలో కలియదున్ని సూపర్‌ఫాస్పేట్‌ను వేసుకోవాలని, ప్రత్తిలో రసంపీల్చే పురుగుల నివారణకు ఎసిటామిప్రైడ్ లేదా థయోమిథాక్సా మ్‌లనుపిచకారి చేయాలని సూచించారు. వరినాటు వేసే రైతులు ఎకరాకు 20కెజీల జింకు సల్ఫేట్‌ను ఆఖరిదుక్కిలో వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్, ప్రశాంత్, మనోజ్‌కుమార్, రాజశేఖర్, తదితరులున్నారు.

## కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి

గార్ల, జూలై23 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో అన్నివసతులతో అధునాతనంగా నిర్మించిన 30పడకల కమ్యూనిటి ఆరోగ్యకేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బందిని నియమించి నాణ్యమైన వైద్యం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, న్యూడెమక్రసి మండలకార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిహెచ్‌సిని పరిశీలించడానికి వచ్చిన ఆర్డిఓ ఎల్. అలివేలు, జిల్లాపంచాయితీ అధికారి జె.హరిప్రసాద్,లకు సిపిఎం, న్యూడెక్రసి, కాంగ్రెస్‌పార్టీల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఏజన్సి మండలంలో 40వేలమందికి పైగా ఉన్న ప్రజలకు మండల కేంద్రంలో అన్ని వసతులు ఉన్నా వైద్యులు లేక వైద్యం అందక ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం వేలరూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. వైద్యులను నియమించాలని కోరుతూన్నా జిల్లావైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లావైద్యాధికారులు స్పందించి వెంటనే వైద్యులను, వైద్యసిబ్బందిని నియమించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్య హరినాయక్, కందునూరి ఈశ్వరలింగం, సంగు నాగరాజు, మాళోత్ శాంతికుమార్, ప్రవీణ్, కోటయ్య, సత్యనారాయణ రెడ్డి, జి.మోహన్‌రెడ్డి, తదితరులున్నారు.

## కార్మిక రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

గార్ల, జూలై23 (ప్రభాతవార్త):



రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఐ మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ రవీందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్‌కార్డులు, పించన్లు ఇవ్వాలని, ఇచ్చిన హమీల మేరకు అర్హులైన ఇండ్లు లేనివారందరికి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, పోడురైతులకు పోడుహక్కు పత్రాలు అందించాలని వినతిపత్రంలో పెర్కోన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టిమండల కార్యదర్శి జంపాల వెంకన్న పోతుల నరసింహరావు, లావుడ్య భీముడు, మాగంలోకేష్, శివ, నగేష్, సాయి, ధనమ్మ, తదితరులున్నారు.

## రాబోవు ఎన్నికల్లో యువతపాత్ర కీలకం

నర్సింహులపేట,జూలై 23, (ప్రభాతవార్త



రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పాత్ర కీలకం కానుందని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రేఖ అనీల్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...దోర్నకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షునిగా తమపేర్లను ఆన్‌లైన్లో నమోదు చేసుకోవడం జరిగిందని, తాము పార్టీకోసం అహర్నిషలు కష్టపడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, జిల్లా యుత్ అధ్యక్షునిగా తమకు అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌ను కోరనున్నట్లు తెలిపారు.

## కామ్రేడ్ చంద్రశేఖర్ సేవలు మరువలేనివి

నర్సింహులపేట,జూలై 23, (ప్రభాతవార్త



సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ కేంద్రకమిటీ కంట్రోల్ కనెక్షన్ చైర్మెన్,పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చంద్రశేఖర్ సేవలు మరువలేనివని పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు,ముంజంపల్లి వీరన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. బక్కయ్య, మల్లేషం,రమేష్,మోహన్,క్రిష్ణమూర్తి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన నాయకులు

ఇనుగుర్తి,జూలై 23, (ప్రభాతవార్త




ఉమ్మడి మండలం నెల్లికుదురుకు నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రమేష్‌బాబును ప్రస్తుత ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసీ కదిరే జగన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కాలేరు శివాజీ,పెద్దతండా గ్రామపార్టీ అధ్యక్షులు బానోతు వారన్నలు కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి,శాలువాతో సన్మానించినట్లు వారు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలి

కురవి,జూలై23,(ప్రభాతవార్త

గత ప్రభుత్వం కొత్తరేషన్‌కార్డు, ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయకుండా తాత్సారం చేసిందని నూతన ప్రభుత్వమైన అర్హులైన లబ్దిదారులకు మంజూరి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయం నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. గత 8ఏళ్లుగా అర్హులైన వారికి తెల్లరేషన్‌కార్డులు మంజూరి చేయకపోవడంతో సామాన్య ప్రజలు అనేక సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి సమస్యలతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొగుల శ్రీనివాస్‌గౌడ్, కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, కొరియాల వీరన్న, బూర్గుల కృష్ణ, పద్మావతి, జానకి, మల్లమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రైతు భరోసా,పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి : సిపిఐ

నెల్లికుదురు, జూలై 23, (ప్రభాతవార్త



రైతులకు రైతు భరోసాతోపాటు,గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి బైస స్వామి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ప్రస్తుతం రైతుల వానాకాలం పంటలకు అందించే రైతు భరోసాను,గత 8నెలలుగా జిపి కార్మికులకు వేతనాలు అందక ఇబ్బందులు పడ్తున్న నేపధ్యంలో వేతనాలు చెల్లించి రైతులకు,పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఎన్నికలప్పుడు అధికారంలోకి రావడానికి ప్రభుత్వం హామీ ఇచ్చిన 18సంవత్సరాలు నిండిన మహిళలకు రూ.25వందలు నెలనెల అందచేయాలని, భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు,పెన్షన్లు 4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందచేయాలని డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి తూటి వెంకట్‌రెడ్డి,చిర్ర సత్యనారాయణ, శ్రీరాం వెంకటేశ్వర్లు,చిర్ర వెంకన్న,వై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఆదర్శవంతగా తీర్చిదిద్దుతా

నర్సింహులపేట,జూలై 23, (ప్రభాతవార్త



డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ సహకారంతో మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని గుడిబజారులో విద్యుత్ స్థంభం విరిగిపోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులకు విద్యుత్ అధికారులకు ప్రజలకు ఏలాంటి విద్యుత్ అంతరాయం కలుగకుండా తక్షణమే మరమత్తులు చేపట్టాలని ఆదేశాలివ్వడంతో వెంటనే నూనత స్థంబాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూశారు.ఇదే క్రమంలో మండలంలోని వివిద గ్రామాల్లో సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించే ందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామపార్టీ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ,నాయకులు రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

చిన్నగూడూరు,జూలై 23,(ప్రభాతవార్త



మండలంలో కొత్తగా పట్టాపాసుపుస్తకాలు వచ్చిన రైతులు, ఇంత రవకు రైతుబీమాకు ధరఖాస్తు చేసుకోని రైతులు ఆగస్టు 5లోపు రైతుబీమాకు ధరఖాస్తు చేసుకోవాలని ఎఈవో విష్ణు మంగళవారం రైతులకు తెలిపారు. ధరఖాస్తు చేసుకునే రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని, 18 నుండి 59సంవత్సరాల వయసు మద్యలో ఉన్న వారు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విహార యాత్రలో విషాదం

## బొగత జలపాతంలో పడి యువకుడు మృతి

వాజేడు, జూలై 23, ప్రభాతవార్త:

బొగత జలపాలంలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వరంగల్ జిల్లా ఎనమాముల మార్కెట్, సుందరయ్యనగర్‌కు చెందిన బొనగాని జస్వంత్ (19) స్నేహితులతో కలిసి మంగళవారం విహార యాత్రకు బొగతకు వచ్చాడు. బొగత అందాలను తిలకించిన వీరు జలపాతంలో స్నానం చేసేందుకు కొలనులోకి దిగగా, వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో గల్లంతయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బండారు కుమార్, ఎస్ఐ తిరుపతిరావులు సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా మృత దేహం లభ్యమైంది. తోటి మిత్రులైన సాయి కిరణ్, నాగేంద్ర, సుశాంత్, వంశీ, గౌషిలతో కలిసి చీకుపల్లి బొగతకు వచ్చి గల్లంతవడంతో స్నేహితులు కన్నీరుమున్నీగా విలపిస్తున్నారు.



### అధికారుల మాట పెడచెవి

గత వారం రోజులుగా బొగత జలపాతంలో స్నానాలు చేయవద్దని అధికారులు విన్నవించినా పెడ చెవిన పెట్టడంతో ఈ విషాద సంఘటన చోటు చేసుకుందని పలువురు అంటున్నారు. ఇకనైనా పర్యాటకులు అధికారుల సూచనల మేరకు అప్రమత్తంగా ఉండాలని మండలవాసులు కోరుకుంటున్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

## -38వేల నగదు, 2ద్విచక్ర వాహనాలు, 5మొబైల్స్ స్వాధీనం
## -7గురుపై కేసు నమోదు

మహబూబాబాద్,జూలై23,ప్రభాతవార్త

మహబూబాబాద్ టౌన్ ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పెరకభవన్ సమీపంలో ఒ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 38వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 5మొబైల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న మహబూబాబాద్‌కు చెందిన టునగర్ ఈశ్వర్, మాలే లక్ష్మణ్, గుండ్ల రాజశేఖర్, బండారి శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ఒరుగంటి ధనుంజయ, ఎం.డి ఫరీద్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఎం.డి ఫరీద్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఎవరు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదని చేసేవారిని ప్రొత్సహించకూడదని ఇలంటి చర్యలకు పాల్పడేవారిపై పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

# అక్రమ బియ్యం సరఫరా ముఠా గమ్మత్తు

## -పోలీస్ స్టేషన్ ముందే బియ్యాన్ని పట్టించిన ఒక వర్గం
## -బియ్యం అక్రమ రవాణాలో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు
## -డయల్ 100కు ఫిర్యాదు రంగంలోకి దిగిన పోలీసులు

గణపురం, జూలై 23, ప్రభాతవార్త

గణపురం మండలంలోని బియ్యం అక్రమ రవాణా చేసే ముఠా ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకొని పోలీసులకు దొరికిన సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది...వివరాలులోకి వెళ్తే...మండలంలోని రెండు వర్గాల పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి కాళేశ్వరం మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య అధిపత్య పోరు తలెత్తింది. దీంతో ఒకరి బియ్యాన్ని మరోకరు పోలీసులకు ఫిర్యాదు చేసి పట్టించారు. సోమవారం రాత్రి 10:30 గంటలకు గణపురం మండల కేంద్రం సమీపంలోని కొత్తపల్లి గ్రామంలో నిలువ చేసిన సుమారు 2 లక్షల పైగా విలువచేసే 12 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులక పట్టించారు. దీంతోబియ్యం డంప్ బాధితులు కర్కగట్టి మరో వర్గానికి చెందిన డీసీఎం వాహనం 4 లక్షల విలువ చేసే 17 టన్నుల బియ్యంతో వెలుతుర్లపల్లి క్రాస్ నుండి గణపురం మండల కేంద్రానికి చేరుకోగానే డంపు బాధితులు మంగళవారం తెల్లవారుజామున పోలీస్ స్టేషన్ సమీపంలపోని పాల కేంద్రం వద్ద ద్విచక్ర వాహనాలను రోడ్డుకు అడ్డంగ పెట్టి డీసీఎం వాహనాన్ని



నిలిపివేశారు. దీంతో డీసీఎం వాహనం డ్రైవర్ పరారయ్యాడు.వెంటనే డంపు బాధితులు డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని డిసిఎం వాహనాన్ని పోలీస్ స్టేషన్‌క తరలించారు. ఈ తతంగం మొత్తం సుమారు గంటకు పైగా సినిమా పక్కిలో ప్రధాన రహదారిపై జరిగింది. ఇరు వర్గాల మధ్య అధిపత్య పోరు ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌కు చేరింది. రెండు చోట్ల పట్టుకున్న బియాన్ని రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

# గుడంబా స్థావరాలపై పోలీసుల దాడులు

ఇనుగుర్తి,జూలై 23, ప్రభాతవార్త

మండలంలోని పలుతండాల్లోని గుడంబా స్థావరాలపై మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎస్సై మురళిధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని తారసింగ్ తండా జిపి పరిధిలోని బావోజీ తండలో జరిపిన దాడుల్లో 10లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడంతోపాటు ఒక్కర్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.చట్టవ్యతిరేఖ కార్యకలాపాలైన గుడుంబా,గుట్కా,గంజాయి వాటిని విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకన్న,అరుణ,బాబు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులు తాలలేక వ్యక్తి మృతి

నెక్కొండ, జూలై 23, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులు తాలలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన అప్పలరావుపేట గ్రామం లో మంగళ వారం చోటు చేసుకుంది. అప్పలరావుపేట గ్రా మానికి చెందిన ముత్తినేని శ్రీనివాస్ (56) ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన సోమవారం రాత్రి సమయంలో తన ఇంట్లి స్లాబ్‌కు తాడుతో ఉరివే సుకొని చనిపోయాడు. ఇట్టి విషయంలో మృతుని కుమారుడు మునత్తినేని రాజవంశీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



## గుడుంబాను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

గార్ల, జూలై23 ప్రభాతవార్త:



గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబాను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ ఎస్సై అశోక్, పోలీస్‌సిబ్బందితో కలిసి మహబూబాబాద్ ఎక్సైజ్‌పోలీస్ స్టేషన్ పరిధిలో గార్లమండల పరిధిలోని మర్రిగూడెం, తదితర గ్రామాలలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు పెర్కొన్నారు. గుడుంబాను రవాణా చేస్తున్న జాటోత్ భీముడు, జాటోత్ భద్రాజీలపై కేసునమోదు చేసి 8లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్‌చేసినట్లు ఆయన పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబానికి బియ్యం అందజేత

గార్ల, జూలై23 ప్రభాతవార్త:

మండల పరిధి పోచారం గ్రామపంచాయితీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తిప్పారపు సాయిలు కుటుంబానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం అందజేశారు. మృతుడి దశదిన ఖర్మల సందర్భంగా మంగళవారం అభిమాన సంఘం నాయకులు పసుపులేటి నాగార్జున ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని సందర్శించి ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా 50కేజీల బియ్యం అందజేసి కుటుంబానికి తమప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు మన్నేపల్లి సైదయ్య, మన్నేపల్లి వెంకయ్య, బాదావత్ ప్రసాద్, కొంగర రమేష్, కొమ్ము రవి, పింగళి గణేష్, హరీష్, తదితరులున్నారు.



# మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు అలాగే ఐడిఓసి కార్యా లయంలో జిల్లా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకో వాలని సూచించారు. మహిళ్యా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా ప్రతిపాదనలు స్వీకరించాలని డిఆర్డీను అదేశించారు. ఐడిఓసిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయకున్న క్యాంటిన్ నాణ్యతకు ఆదర్శంగా నిలవాలని ఆయన తెలిపారు. సాంప్రదాయ వంటకాలను జిల్లా ప్రజలకు పరిచయం చేయాలని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా లభ్య మయ్యే వనరులు, వస్తువులు ఆధారంగా అవసరాలకు తగ్గట్టుగా మహిళా శక్తి క్యాంటిన్‌కు బిజినెస్ మోడల్స్ రూపొంది ంచాలని డిఆర్డీఓకు సూచిం చారు. మన జిల్లాలో మండల, ఐడిఓసి కార్యాల యంలో ఏర్పాటు చేయ నున్న మహిళా శక్తి క్యాంటీన్లు మోడల్‌గా ఉండాలని ఆయన పేర్కొ న్నారు. మహిళా సంఘాలను బలో పేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మహిళలు సద్విని యోగం చేసుకొని వ్యాపార వేత్తలుగా ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్

**- చిన్నారులకు మెనూప్రకారం ఆహారం అందించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, జూలై 23 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని కోర్టువద్దగల మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా బాలసదనంలోని అన్ని గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం, అలాగే వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు నిర్దేశించిన





మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని సదనం సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. నైట్‌వాచ్‌మెన్ తప్పనిసరిగా సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు బాలసదనంలో ఉండాలని, అలాగే మెడికల్ ఆఫీసర్ నెంబరు, చైల్డ్‌హెల్ప్‌లైన్ నెంబర్,ఇతర ఎమర్జెన్సీ నెంబర్లు అన్నీకూడా డిస్‌ప్లే చేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీసీకెమెరాలను పర్యవేక్షించి విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. బాలసదనం బిల్డింగ్ పెండింగ్ మరమ్మతులన్నీ పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ఎఫ్ఆర్వో రాజు, బాలసదనం సూపరింటెండెంట్ వేరోనిక, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డోర్నకల్‌లో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,జూలై23,ప్రభాతవార్త*

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని డోర్నకల్ మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కస్తూర్బాపాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజాపరిషత్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిహెచ్‌సి పరిధిలోని 13సబ్ సెంటర్‌ల ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధం చేసుకో వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, గ్రామాల వారిగా వైద్య సేవలు అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో



వాలన్నారు. రాజుతండాలోని అంగన్వాడికేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అంది ంచాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ప్రజాపాలన కౌంటర్‌ను సందర్శించి ధరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు. అనంతరం తహశీల్దారు, ఎంపిడివో, వైద్యా ధికారులు, పంచాయతీరాజ్ సంబందిత అధికారులతో వర్షాకాలంలో యాక్షన్‌ప్లాన్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు కృష్ణవేణి, ఎంపిడివో శ్రీనివాస్, మండల వైద్యాధికారిని డాక్టర్ సాద్విజ, ఎంపివో మీర్జా, సిహెచ్ఓ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కంట్రోల్ కోసం కమీషనర్ హోర్డింగులు

*వరంగల్ క్రైమ్, జూలై 23 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లాలో గంజాయి కంట్రోల్ కోసం వరంగల్ కమిషన్ అంబర్‌కిషోర్ ఝా వినూత్న పద్దతిలో ప్రచారం చేస్తూన్నారు. గత కొంతకాలంగా వరుస సమీక్ష సమావేశంలతో బిజీగా ఉన్నకమిషనర్ మంగళవారం సరికొత్త పంథాలో ప్రచారానికి పూనుకున్నారు. డ్రగ్స్‌ని తరిమేద్దాం, నగర యువతను కాపాడు కుందాం అనే నినాదంతో వరంగల్ నగరం లోని పలుచోట్ల పెద్దపెద్ద హోర్డింగులతో ప్రజలకు అర్థ మయ్యే రీతిలో




ప్రచారం చేస్తు న్నారు. గంజాయి డ్రగ్స్‌ను నగరంలో నియంత్రించడానికి పోలీస్ కమిషనర్ చేస్తున్న ప్రయ త్నాలను పలువురు అభినందిస్తున్నారు.

## ఈ నెల 31లోగా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**


*నర్సంపేట, జూలై 23, ప్రభాతవార్త*



నర్సంపేట జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి పనులు ఈ నెల 31లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా టిజిఎమ్ఐడిసి అధికారులను ఆదేశించారు.మంగళవారం అధికారులతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలోని అన్ని బ్లాక్‌లలో కొనసాగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు సివిల్ వర్క్ పూర్తయినందున, ఇంకను మిగిలియున్న ఫీనిసింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెల చివరిలోగా ఆసుపత్రి నిర్వహణకు అధికారులకు అప్ప గించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, భోదనేతర సిబ్బంది, ఇతర మౌలిక వసతులు,పరికరాలు సమకూర్చుకొని వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్, టిజిఎంఐడిసి ఈఈ ప్రసాద్, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## వరద కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు కారణంగా అత్య వసర సేవలకు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన వరద కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేస్తూ పరిష్కా రానికి సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తున్నట్లు తెలిపారు. వరద సహాయక చర్యల్లో భాగంగా అత్యవసర సేవలకు కలెక్టరేట్‌లో 24 గంటలు పని చేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 నంబర్లుకు కాల్ చేయాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ కార్య క్రమంలో సిపిఓ శామ్యూల్, ఈడియం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్**

*ములుగు, జూలై 23, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్ నాయక్ అన్నారు. ములుగు మండలంలోని మాధవరావు పల్లి గ్రామంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువ ఉండే కూలర్లు, కొబ్బరి బొండాలు, టైర్లు, పగిలిన కుండలు ఉంచరాదని, వాటిలోని నీటిలో దోమలు పెరుగుతాయని ఆయన అన్నారు. దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. దోమలు నివసించే ప్రదే శాలను పరిశీలించి వాటి భారీ నుండి మనల్ని మనం కాపాడు కోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో డా. దీప్తి, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రజలు తిరిగే ప్రదేశాలలో కుక్కలు లేకుండా చూడాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ**

జనగామ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త) :



జిల్లాలో ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాలలో కుక్కలు ఎక్కువగా లేకుండా చూడాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో వీధి కుక్కలు ఎక్కువ కావడంతో జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు, జిల్లాపంచాయతీ అధికారి కె.అనిల్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.మధుతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ కోర్టు ప్రాంగణంలో కుక్కలు ఎక్కువ కావడంతో న్యాయవాదులు, కక్షిదారులకు, జిల్లాకోర్టులో పనిచేసే సిబ్బందికి కుక్కల వలన ప్రమాదాలు జరగవచ్చునని తెలిపారు. అదేవిధంగా జనగామ మున్సిపాలిటీ ఏరియా, జనగామ జిల్లాలో ప్రజలకు స్కూల్‌పిల్లలకు కుక్కల వలన ప్రమాదం ఉండటం వలన కుక్కలు కరవకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కుక్కలు ఎదురువచ్చినప్పుడు వాటికి భయపడకుడా ఉండాలని, కుక్కల కళ్లలోకి చూడకుండా ఉండాలని, కుక్కలకు సంతాన ఉత్పత్తి కాకుండా ఆపరేషన్ చేయించాలనే ముఖ్యమైన విషయాలపై సమావేశంలో చర్చించారు. జిల్లాలో ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాలలో కుక్కలు ఎక్కువగా లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు కుక్కలపై అవగాహన కలిగించే విధంగా ప్రచారం చేయాలని, మీడియా, పేపర్, వాల్‌పోస్టర్లు, స్కూల్ టీచర్ల ద్వారా పిల్లలకు అర్థమయ్యే విధంగా కుక్కలపై అవగాహన కలిగించాలని తెలియచేశారు. కోర్టు ఆవరణలో ఉన్న కుక్కలను వెంటనే తరలించాలని అధికారులకు తెలియచేశారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**బొట్ల చక్రపాణి సిపిఐ (ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి**

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 23, (ప్రభాతవార్త) :



కేంద్ర బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి విమర్శించారు. మంగళవారం ఆయన సిపిఎం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీల ప్రస్తావనే లేకపోవడం తెలంగాణకు అన్యాయం చేయడమేనన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు కావాల్సిన నిధులపై విన్నవించినా, బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు లేకపోవడం శోచనీయమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన రాజకీయ మనుగడ కోసమే బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు అధిక కేటాయింపులు చేసింది దేశంలో కీలక రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలకు కేటాయింపులు తగ్గించారు. వ్యవసాయం అనుబంధ శాఖలకుసంబంధించి రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించింది రుణమాఫీ, కిసాన్ సమ్మాన్ నిధులు పోగా రూ. 17 వేల కోట్లు మాత్రమే ఉంటున్నాయి. వేతన జీవుల ఆశలను అడియాశలు చేశారు. ఐటి స్లాబులను పెంచారే తప్ప పన్నును మాత్రం తగ్గించలేదు. ఇది వేతనజీవుల్లో తీవ్ర అసంతృప్తిని పెంచింది. దేశంలో 30 లక్షల మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. దీంతో నిరుద్యోగం తీవ్రంగా పెరిగింది. ప్రతి యేటా 40 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని బడ్జెట్ ప్రసంగంలో హామీనిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్న నేపథ్యంలో ఈ ఉద్యోగాల కల్పన ఎలా సాధ్యం? విద్య వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గాయి, ఆహార భద్రతకు గతం కంటే రూ. 12 వేల కోట్లు తగ్గించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పెన్నన్లు గత కేటాయింపులే కేటాయించారు. పిల్లలకుబాలింతలకు పౌష్టికాహారం అందించే పోషన్ పథకం నిధులకు కోత పెట్టారు. బియ్యం, గోదుమలతో పాటు నిత్యావసర వస్తువులు కూడా ఇవ్వాలి. కార్పొరేట్ శక్తులపై పన్నులు వేయకుండా 20 లక్షల లోపు ఆదాయం వుండే మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం వేయడం అత్యంత దుర్మార్గం. ఇది పూర్తిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చేసే బడ్జెట్ కేవలం కార్పొరేట్ శక్తులకు సంతృప్తినిచ్చే బడ్జెట్ లా ఉందని ఆయన విమర్శించారు.

# మా ఉద్యోగాలను రెగ్యులర్‌చేయండి.

**పశ్చియ ఎమ్మెల్యే నాయనకి ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినతి**

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 23, (ప్రభాతవార్త) :



పాఠశాల విద్యాశాఖ లో భాగమైన సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని, తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి తండ రమేష్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చియ నియోజకవర్గ శాసనసభసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని హనుమకొండలోని ఆయన క్యాంపు ఆఫీసులో, వరంగల్, హనుమకొండ జిల్లాల గ్రీవెన్స్ లలో సోమవారం కలిసి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మాట్లాడుతూ 2023లో తమ ఉద్యోగాల క్రమబద్దీకరణకు రాష్ట్ర స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంలో హన్మకొండ ఏకశిల పార్క్ ధర్నా చౌక్లో జరిగిన హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగాల దీక్షా శిబిరాన్ని టిపిసిసి అధ్యక్ష హోదాలో 13 సెప్టెంబర్ 2023న సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెల రోజుల్లో మీ ఉద్యోగాలను క్రమబద్దీకరిస్తామని హామీని ఇచ్చిన విషయాన్నిగుర్తు చేయడంతో పాలు, దీక్ష శిబిరాన్ని సందర్శించినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి హన్మకొండ జిల్లా ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కెఆర్ నాగరాజుతో పాటు తమరు ఉన్నారని గుర్తచేస్తు తమ ఉద్యోగాన్ని క్రమబద్దీకరించాలని విననవించామని రాబోవు అసెంబ్లీసమావేశాల్లో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ జరిగే విధంగా చర్యలు తీసుకునే విధంగా రిప్రెసెంట్ చెయ్యాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కోరామని అన్నారు. అందుకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సమగ్రశిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల శ్రీనివాసు, రాజు, వరంగల్ జిల్లా కార్యదర్శి తండ రమేష్, స్వాతి, డీఈవో స్టాఫ్ రఘుశ్యాం, ఉద్యోగులు షఫి, రాంప్రసాద్, ప్రవీణ్, సుమలత, స్వాతి, రేణుక, మన్ని, మంజుల, సుధ, సంపత్, యాదగిరి, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక

హన్మకొండ ఎడ్యుకేషన్, జులై 23, (ప్రభాతవార్త) :





తెలంగాణ పిఆర్టియు నూతన కార్యవర్గాన్ని మంగళవారం ప్రకటించారు. హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బి. రాజేశ్వరయ్యచారి, బాణోత్ రాజన్నలు బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పర్వతి సత్యనారాయణల ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా బి.రాజేశ్వరయ్యచారిని మరొకమారు నూతన ప్రధాన కార్యదర్శిగా బాణోత్ రాజన్నని నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్య కోసం సంఘ పటిష్టత కోసం కృషి చేస్తానని తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పర్వతి సత్యనారాయణలకు ఉపాధ్యాయులైన సంఘ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యకర్తలు హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భీమోజు రాజేశ్వరయ్య చారి, బాణోత్‌రాజన్నలకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ, జులై 23, (ప్రభాతవార్త)

సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్లవాడ గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగలు, దోమలు పెరిగే సంభావ్యతను అంచనా వేయడం గురించి, వాటి పెరుగుదల నివారణకు అవగాహన కల్పించడం జరిగింది. శిబిరానికి వచ్చిన రోగులకు టీపీ,షుగర్ టెస్టులు నిర్వహించారు. గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్‌లో క్లోరినేషన్ చేయుటకు గ్రామ సెక్రటరీకి సూచించారు.

# దామెర గ్రామ కార్యదర్శిగా చిదురాల రాజేష్

**-గోపాల్ పూర్‌కు మిల్కూరి గణపతి**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామెర గ్రామానికి మిల్కూరి గణపతి కార్యదర్శిగా ఉండగా వారి స్థానంలో చిదురాల రాజేష్ జైన్ అయ్యారు. అదేవిధంగా జిలుగుల కార్యదర్శి వినోద్ కుమార్ నడికుడ మండలం చర్లపల్లికి బదులు కాగా వారి స్థానంలో వీరనారాయణపూర్ సందీప్, జీలుగులకు బదిలీ అయ్యారు. భావుపెట్ కార్యదర్శిగా విధులు నిర్వహించిన ప్రవీణన కుమార్ కమలాపూర్ మండలం దేశరాజ్ పల్లెకు బదిలీ అయ్యారు. గోపాల్పూర్‌లో పనిచేసిన శ్రీనివాస్ బావూ పేట్‌కు బదిలీ కాగా వీర నారాయణ పూర్ గ్రామ కార్యదర్శిగా భీమదేవరపల్లి మండలం మాణిక్య పూర్ గ్రామానికి చెందిన శ్రీనాథ్ బదిలీ అయ్యారు. ఆరేపల్లి కార్యదర్శి స్థానంలో జైన్ కావాల్సింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎస్.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంతకుముందు పనిచేసిన ఎంపీఓ రవి దామెర స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన రవి కూడా కమలాపూర్ మండలానికి బదిలీ అవ్వడం, అక్కడ నుండి ఇంతకు ముందు పనిచేసిన గజ్జల విమల ఎంపీడీవో ఆఫీస్‌కు బదిలీ అవ్వడం విశేషం అని అన్నారు. ఉద్యోగరీత్యా బదిలీ అవడం కామన్ అని, మంచి మనసుతో ఎక్కడ పని చేసిన ప్రజల నుంచి సేవాభావాలు వేను వెంటనే ఉంటాయని ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ అన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, జులై 23, (ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కునూర్ సతీష్‌కుమార్ కోరమండల్ అగ్రిసెన్స్ ప్రైవేటు లిమిటెడ్ వరంగల్ సేల్స్ అధికారిగా విధులు నిర్వహిస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. మంగళవారం నర్సంపేట అగ్రిపురుగుల మందుల కంపెనీ యూనియన్ ఆధ్వర్యంలో పరామర్శించి బాధితునికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో అగ్రియూనియన్ నర్సంపేట అధ్యక్షులు బేతి నగేష్, ఉపాధ్యక్షులు ఒదేలు, ప్రసాద్, గౌరవ అధ్యక్షులు కొలిపాక సుభాష్, కోశాధికారి పాదిలె కుమారస్వామి, సలహాదారులు తోటకూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# నాటు సారా విక్రయిస్తే ప్రభుత్వ పథకాలకు గండి

**-పరకాల ఆర్డీఓ నారాయణ**

పరకాల, జులై 23, (ప్రభాతవార్త



నాటుసారా విక్రయిస్తే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా జిల్లా కలెక్టర్ సిఫార్సు చేస్తామని పరకాల ఆర్డీఓ నారాయణ హెచ్చరించారు.మంగళవారం పరకాల పోలీస్ స్టేషన్‌లో గుడుంబా తయారీ,అమ్మకం,రవాణాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో నారాయణ మాట్లాడుతూ నాటు సారా విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యతు తప్పవని హెచ్చరించారు.అనంతరం ఏసీపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ గుడుంబా తయారీలో పాల్గొన్న వారందరిని బైండోవర్ చేయడం జరుగుతుందని గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారికీ ఎలాంటి ప్రభుత్వ ప్రోత్సకాలు రాకుండా జిల్లా కలెక్టర్‌కు వీరి పేర్లతో లిస్టు తయారుచేసి పంపుతామనీ హెచ్చరించారు.ఎవరైనా మరల గుడుంబా కేసులలో ఉంటె వారిపై పిడి యాక్ట్ కేసులు పెడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎంపీడీవో ఆంజనేయులు, పరకాల ట్రాన్స్ కో ఏఈ సత్యనారాయణ, ఎక్సైజ్ సీఐ తాతాజీ, పరకాల ఎస్ఐ రమేష్, ఎక్సైజ్ ఎస్సైలు జ్యోతి, సులోచన, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుంకెనపల్లి మాజీ సర్పంచి జంగమ్మ మృతి

*చిట్యాల రూరల్, జులై 23, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకురాలు మాజీ సర్పంచి ఆవుల జంగమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందింది. ఆమె మృతితో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచిగా 1995 నుంచి 2001 వరకు పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. సిపిఎం పార్టీ నాయకురాలిగా గ్రామంలో ఎన్నో పోరాటాలను ఆమె నిర్వహించారు. జంగమ్మకు భర్త యాదగిరి, కుమార్తె ఉన్నారు. కుమారుడు సుమారు 20ఏళ్ళ క్రితం మృతిచెందాడు. జంగమ్మ అంత్యక్రియలు ఆగ్రామంలో బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జంగమ్మ మృతిపట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు సంతాపం తెలిపారు.

## కార్మికుల శ్రేయస్సు బిఎంఎస్‌తోనే సాధ్యం

**-బీఎంఎస్ రాష్ట్ర నాయకుడు అడగాని జనార్ధన్‌రావు**

*పరకాల, జులై 23, ప్రభాతవార్త*

కార్మికుల శ్రేయస్సు, సంక్షేమం బిఎంఎస్‌తోనే సాధ్యమని సంఘం రాష్ట్ర నాయకుడు అడగాని జనార్ధన్‌రావు చెప్పారు. బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దర్జి సంఘం అధ్యక్షుడు బొమ్మకంటి కుమారస్వామి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని బస్టాండు సెంటర్‌లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రావు మాట్లాడుతూ దేశం కోసం పనిచేస్తాం, తగిన వేతనం సాధిస్తాం అనే నినాదంతో పనిచేస్తుందని, కార్మికులకు దేశం పట్ల అంకితభావం ఉన్నప్పుడు దేశభక్తి వారిలో నిర్మాణం అవుతుందన్నారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ తన వంతు కృషి చేస్తుందని అన్నారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం నిరంతరం బీఎంఎస్ కృషి చేస్తుందన్నారు. ప్రతీ కార్మిక కుటుంబానికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం లభించే విధంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బిఎంఎస్ పోరాటం ప్రతి కార్మికుని సంక్షేమం కోసం పోరాడుతుందని అన్నారు. దేశంలో రోజు రోజుకు కార్మికుల సంక్షేమాన్ని



యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయని కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. సంఘటితంగా ఉండి సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి కనీస సౌకర్యాలు లభించే విధంగా న్యాయం జరిగే వరకు నిరంతర పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేఘ రాజు, ఓంప్రకాష్, సాంబయ్య, సుధాకర్, శ్యామ్, రవి, శంకర్, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో ఆకస్మిక తనిఖీలు

*బీబీనగర్, జులై 23 ప్రభాతవార్త*



బీబీనగర్ మంలంలోని 1,2,3,6 అంగన్‌వాడి కేంద్రాలను మంగళవారం జిల్లా అధికారిణి క్రిష్ణవేణి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నెల పిల్లలను బరువు, పోషణ తదితర రికార్డులను పరిశీలించారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. మండల సమాఖ్య సమావేశంకు హాజరై వారితో ముచ్చటించారు. బాల్య వివాహాలను అరికట్టాలని, మంచి, చెడు, స్పర్శ, ఇతర సమాజిక సమస్యలపై స్పందించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సిడిపిఓ స్వరాజ్యం, ఎసిడిపిఓ రమ, సూపర్‌వైజర్ కె.కరుణ, అంగన్‌వాడి టీచర్లు హేమలత, భాగ్యలక్ష్మి, సరస్వతి, రజిత తదితరులున్నారు.

## అసంపూర్తిగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయండి

**-21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పిజయంత్‌లాల్**



**పరకాల, జులై 23, ప్రభాతవార్త** వార్డులో అసంపూర్తిగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పి.జయంత్‌లాల్ కోరారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ నరసింహ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయంతలాల్ మాట్లాడుతూ వార్డు పరిధిలోని హుజురాబాద్ రోడ్డు నుండి నటరాజ్ థియేటర్ వరకు ఆదర్శనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరైన కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదని తెలిపారు. పనులు చేపట్టకపోవడంతో స్థానిక ప్రజలు గుంతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జయ థియేటర్ రోడ్డు నుంచి సుధామల్ల సమ్మయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి నెలలు గడిచినా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఆ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలంటే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ స్పందించి నిలిచిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూత్తి చేసి తమ ఇబ్బందులు తొలగించాలని కోరారు.

## ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలిః ఎస్ఎఫ్ఐ

*హాలియా, ప్రభాతవార్త. జూలై 23ః*




ప్రభుత్వ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించా లని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్‌లు అన్నారు. విద్యారంగ సమస్యల పరిరక్షించా లని జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం హాలియాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వం చొరవ చూపి ప్రహారీ గొడ నిర్మించాలన్నారు. అదే విధంగా గతంలో కొన్ని పభ్రుత్వాలు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసి కొంత కాలం వరకే దాన్ని అమలు చేసి మళ్లీ పూర్తిగా పథకాన్ని విస్మరించిందన్నారు. కొత్త ప్రభుత్వమైన ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. కార్యకమ్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వర్షిత్, చందు, జానీ, స్వప్న, సంధ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదారం సొసైటీ పరిధిలో 396 మందికి రుణమాఫీ

*పరకాల, జులై 23, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని మాదారం సింగిల్ విండో కార్యాలయంలో వ్యవసాయ రైతులు తీసుకున్న రుణానికి రాష్ట్ర ప్రభుత్వం సొసైటి పరిధిలో 396 మంది రైతుల రుణమాఫీ జరిగినట్లు పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి తెలిపారు. మంగళవారం సొసైటి కార్యాలయంలో 25మంది రైతులకు 16లక్షల రుణమాఫీ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్ష లోపు తీసుకున్న రుణాన్ని మాఫీ చేయడం జరుగుతుందని ఇచ్చినహామి మేరకు లక్ష రూపాయలు తీసుకున్న రైతుల రుణాలను మాఫీ ఉత్తర్వులు జారీ అయినట్లు ఆయన వివరించారు. 396 మంది రైతుల రుణమాఫీకి గాను ఒక కోటి 95లక్షల 1271 రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ అయిన రైతులు సొసైటీని సంప్రదించి నూతన రుణాలు తీసుకోవచ్చన్నారు. లక్షలోపు



రుణమాఫీ కానీ పరకాల, నడికూడ మండలాల రైతులు స్థానిక ఏఈవో, మండల వ్యవసాయ అధికారులు సంప్రదించాలని కోరారు. అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వర్తింప జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటీవ్ బ్యాంక్ మేనేజర్ సౌందర్య, డైరెక్టర్లు కొమ్మాడి రాజిరెడ్డి, జంగిలి రాజనర్సయ్యా, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్, సొసైటి కార్యదర్శి రాజేందర్,రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా శానిటేషన్ చేయాలి

*కేతేపల్లి, జులై 23, ప్రభాతవార్త:*

కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రత్యేక అధికారి డి. నాగేశ్వర్‌రావు సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా శానిటేషన్ చేయాలని నీటి నిల్వ ప్రాంతాలలో అయిల్ బాల్స్, బ్లీచింగ్ వేయడం ఫాగింగ్ చేయడం, నీటి లీకేజ్‌లను మూసీవేయాలని పరిశుభ్రమైన త్రాగునీటిని అందించాలని వనమహోస్తవంలో భాగంగా మండల టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి పాదులు సక్రమంగా చేసి పూత కర్ర సహాయంగా పెట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో విద్య, ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు, రక్త పరీక్షలు అన్ని రకాల పరీక్షలు ముఖ్యంగా గర్భిణీలకు, బాలింతలకు సక్రమంగా చేయాలని, ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావాలని ఆదేశించారు. మరియు ప్రభుత్వ రుణమాఫీ



వివరాలు అగ్రికల్చర్ అదికారితో సమీక్ష చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడివో ఏఓ పురుషోత్తం, ఎంపిఓ జి.నాగలక్ష్మి, సూపరింటెండెంట్ డి.భవాని, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సిబ్బంది మండల ప్రత్యేక అధికారిని సన్మానించారు.